# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

పేజీలు 9

గురువారం, జూన్ 15, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## బిపర్‌జాయ్ తుఫాన్ ఉగ్రరూపం



హైదరాబాద్ , జూన్ 14, (వాయిస్ టుడే): బిపర్‌జాయ్ తుఫాన్ మరింత ఉగ్రరూపం దాల్చుతోంది. గుజరాత్ తీరం వైపు దూసుకొస్తూ అంతకంతకూ బలపడుతోంది. తుఫాన్ ధాటికి గుజరాత్ గజగజ వణికిపోతోంది. ఈ తుఫాన్.. గుజరాత్‌లోని జఖౌ వద్ద రేపు సాయంత్రం తీరం దాటనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ద్వారక, కచ్ ప్రాంతాల మధ్య 150 కిలోమీటర్ల వేగంతో తీరాన్ని తాకనున్నట్లు అంచనా వేస్తోంది. అదే జరిగితే ఆ ప్రాంతంలో విధ్వంసం ఖాయంగా కనిపిస్తుంది. బిపర్‌జాయ్ తుఫాన్ పశ్చిమ తీరంలో పెను విధ్వంసం సృష్టించే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. దాంతో.. తీర ప్రాంతాల్లో విపత్తు బృందాలను మోహరించారు. గుజరాత్, మహారాష్ట్రలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో లక్షా 30 వేల మందిని ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

# బీఆర్ఎస్.. 'గ్రేటర్'.. ట్రబుల్స్?




## గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు వ్యతిరేక పవనాలు

**ప్రత్యేక దృష్టి పెట్టిన కేటీఆర్**

**23 నియోజకవర్గాల్లో గెలిచే సీట్లపై లెక్కలు**

**బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలకు మధ్య విభేదాలు**

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్.. తెలంగాణ రాష్ట్రం మొత్తం ఒక ఎత్తయితే.. గ్రేటర్ హైదరాబాద్ రాజకీయాలది మరో ప్రత్యేకత. మొత్తం 23 అసెంబ్లీ నియోజకవర్గాలతో విస్తరించిన గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం మొత్తానికి కేరాఫ్ అని చెప్పడంలో సందేహం లేదు. ఇంత ప్రాధాన్యం గల రాజధాని ప్రాంతంలో.. వచ్చే ఎన్నికల్లో గెలుపు విషయంలో బీఆర్ఎస్‌కు అనుమానాలు రేకెత్తుతున్నాయనే వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా మంత్రి కేటీఆర్.. జీహెచ్ఎంసీ బీఆర్ఎస్ కార్పొరేటర్ల సమావేశంలో వ్యవహరించిన తీరు పరిశీలిస్తే.. ఆ అనుమానాలకు బలం చేకూర్చేలా వాస్తవ పరిస్థితులున్నట్లు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలకు మధ్య విభేదాలు..

జీహెచ్ఎంసీ పరిధిలో గెలుపు అవకాశాల విషయంలో నమ్మకం పోవడానికి ప్రధాన కారణంగా వినిపిస్తున్న పరిణామం.. బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలకు మధ్య విభేదాలు ఏర్పడడం. మొత్తం 150 వార్డులున్న జీహెచ్ఎంసీలో పలు కీలక వార్డులలో బీజేపీ కార్పొరేట్లరు ఉన్నారు. అంబర్‌పేట నియోజకవర్గాన్నే పరిగణనలోకి తీసుకుంటే.. నల్లకుంట, కాచిగూడ, హిమాయత్‌నగర్ వార్డులలో బీజేపీ కార్పొరేట్లరు ఉన్నారు. వీరు ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లట్లేదు. ఇక.. బీఆర్ఎస్ నేతలే ఉన్న వార్డులలో సైతం.. సదరు కార్పొరేటర్లకు, ఎమ్మెల్యేలకు మధ్య పొసగకపోవడంతో.. స్థానికంగా ఎమ్మెల్యేలకు వ్యతిరేక గ్రూపులను ప్రోత్సహిస్తున్నారని.. కాలనీలు, ఏరియాల వారీగా తమ సొంత వర్గాన్ని ఏర్పరచుకుంటూ.. అధికార పార్టీ ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా పని చేస్తున్నారనే సమాచారం అధిష్టానం దృష్టికి వెళ్లినట్లు సమాచారం. దీంతో ఆయా నియోజకవర్గాల్లో గెలవాలంటే క్షేత్ర స్థాయిలో కార్పొరేటర్లు కీలకమని గుర్తించిన నేతలు.. ట్రబుల్ షూటింగ్‌కు పూనుకునట్లు తెలుస్తోంది. ఈ మేరకు కార్పొరేటర్లకు కేటీఆర్ క్లాస్ తీసుకున్నారని.. ఎమ్మెల్యేలకు సహకరించాలని ఆదేశించారనే వార్తలు సైతం వినిపిస్తున్నాయి.

### ఎమ్మెల్యేలపై అసమ్మతి..

ఇక.. ఎమ్మెల్యేల పనితీరును పరిగణనలోకి తీసుకుంటే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ అసమ్మతి, అసంతృప్తి కనిపిస్తోంది. పార్టీ నేతలే కాకుండా సాధారణ ప్రజలు సైతం బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మౌలిక సదుపాయాల కల్పన, మంచినీటి సమస్య, ఇతర స్థానిక సమస్యల పరిష్కారానికి సదరు ఎమ్మెల్యేలు ఏ మాత్రం చొరవ చూపట్లేదనే వాదన ప్రజల్లోంచి వినిపిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో తమ ఎమ్మెల్యేను చూసి కొన్ని నెలలైందనే మాటలు కూడా వినిపిస్తున్నాయంటే.. ఎమ్మెల్యేల పనితీరును అంచనా వేయొచ్చు. ఇక..




మంత్రి పదవులు చేపట్టిన తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డిల నియోజక వర్గాల్లో వారు.. ప్రజలకు, అదే విధంగా.. పార్టీ సభ్యులకు కూడా అందుబాటులో ఉండకుండా.. వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా వీరికి బదులుగా సూడో నేతల జోక్యం పెరిగి పోవడంతో.. ఆయా నియోజకవర్గాల్లో సదరు ఎమ్మెల్యేలపై మరింత వ్యతిరేకత ఏర్పడుతోంది.

### సెటిలర్ల ఓట్లు డౌటే..

జీహెచ్ఎంసీ పరిధిలో శివారు నియోజకవర్గాలు కీలకమనేది నేతలు ఎరిగిన సత్యం. కారణం.. ఈ నియోజకవర్గాల్లో సెటిలర్ ఓట్లు విజయాన్ని ప్రభావితం చేస్తాయనేది పలుమార్లు రుజువైంది. అయితే ఈ దఫా ఎన్నికల్లో ఈ సెటిలర్ ఓట్లు తమకు పడతాయా? లేదా? అనే విషయంలోనూ బీఆర్ఎస్ పార్టీలో అనుమానాలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా.. ఎల్‌బీ నగర్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో భారీ స్థాయిలో సెటిలర్ ఓట్లు ఉన్నాయి. గత ఎన్నికల్లో ఎల్‌బీ నగర్‌లో ఓడిన బీఆర్ఎస్‌కు.. ఈసారి.. కూకటపల్లి, శేరిలింగంపల్లిలలోనూ సిటింగ్‌లను గెలిపించుకోవడం కష్టంగా మారిందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈసారి ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 'ఆంధ్రా' సెటిలర్లు వ్యతిరేకంగా కదులుతారని.. ఏపీ విషయంలో బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలు కూడా సెటిలర్లను ఆగ్రహానికి గురి చేసే పరిస్థితి ఏర్పడుతుందనే విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి.

### నగరం నడి మధ్యన కూడా..

శివారు ప్రాంతాలు, సెటిలర్స్ వంటి అంశాలను విస్మరించినా.. నగరం నడి మధ్యన కూడా బీఆర్ఎస్‌కు పరిస్థితులు కొంత వ్యతిరేకంగానే ఉన్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, సికింద్రాబాద్‌లలోనూ ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి కనిపిస్తోంది. ముఖ్యంగా జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ నియోజకవర్గాల్లో అన్ని వర్గాల ప్రజలు నివసిస్తున్నారు. అయితే ఇక్కడి నేతలు మాత్రం ఉన్నత వర్గాలకే అండగా ఉంటూ తమ సమస్యలు పట్టించుకోవట్లేదని సదరు నియోజకవర్గాల్లోని

- మిగతా 2వ పేజీలో



## భవిష్యత్తులో కరోనాను మించిన వైరస్‌లు

**ఎదుర్కొనేందుకు వైద్యశాఖ సిద్ధం**

**ప్రజా సంబంధాలను డాక్టర్లు మెరుగుపరచుకోవాలి: సీఎం కేసీఆర్**

**నిమ్స్‌లో కొత్త భవనానికి శంకుస్థాపన**

**గర్భిణులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ**

హైదరాబాద్, జూన్ 14: రాబోయే రోజుల్లో కరోనాను మించిన వైరస్‌లు పుట్టుకొస్తాయని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. అయినా ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు తెలంగాణ వైద్యశాఖ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఆరోగ్య శాఖ పకడ్బందీగా ఉన్న చోట నష్ట నివారణ తక్కువగా ఉంటుందన్నారు. నిమ్స్‌లో సూపర్ స్పెషాలిటీ కొత్త భవన నిర్మాణానికి బుధవారం ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అనేక వైరస్‌లు పుట్టుకొస్తాయని గతంలో కేంద్రం నుంచి ఇక్కడకు వచ్చిన ఎంటమాలజిస్టులు తనతో చెప్పారని

- మిగతా 2వ పేజీలో

## మనస్సు, ఆత్మ చెప్పిన చోటే ఓటు వేయండి: కేటీఆర్



సిరిసిల్ల, జూన్ 14 : 'ఎన్నికలు రాగానే నాయకులు వస్తారు.. పెద్దపెద్ద ఉపన్యాసాలు ఇస్తారు.. కేంద్రంలో అధికారంలో ఉన్నవారు ఏం చేశారు..? అంతకుముందు యాభైఏళ్లు అధికారంలో ఉన్నవారు ఏం చేశారో ఆలోచించాలి. తొమ్మిదేళ్ల తెలంగాణ ప్రభుత్వంతో బేరీజు వేసుకొని మీ మనస్సు, మీ ఆత్మ ఏది చెబితే అక్కడే ఓటు వేయాలి' అని పురపాలక ఐటీశాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. రాజన్నసిరిసిల్ల జిల్లా సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేటలో టీటీడీ నిధులతో లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవస్థానం, వేణుగోపాలస్వామి దేవస్థానాల పునర్‌నిర్మాణాలకు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డితో కలిసి బుధవారం

- మిగతా 2వ పేజీలో



## మణిపూర్‌లో అర్ధరాత్రి జరిగిన హింసలో 9 మంది మృతి

ఇంఫాల్, జూన్ 14, (వాయిస్ టుడే): మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు ఆగడం లేదు. కేంద్ర సాయుధ బలగాలతో పాటు పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితులు అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నా...అది సాధ్యం కావడం లేదు. గత 24 గంటల్లో జరిగిన అల్లర్లలో దాదాపు 9 మంది ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు వెల్లడించారు. మృతుల్లో ఓ మహిళ కూడా ఉంది. ఖమేన్‌లోక్ ఏరియాలో అర్ధరాత్రి పూట ఉన్నట్టుండి ఫైరింగ్ జరిగింది. 9 మంది అక్కడికక్కడే చనిపోగా...కొందరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడ్డ వారి శరీరాలపై లోతైన గాయాలున్నట్టు వైద్యులు వెల్లడించారు. బులెట్ గాయాలు కూడా ఉన్నట్టు తెలిపారు. దాదాపు నెల రోజులుగా గిరిజన, గిరిజనేతర వర్గాల మధ్య ఘర్షణ జరుగుతోంది. ఈ ఘటనతో మరోసారి కర్ఫ్యూ విధించారు పోలీసులు. పలు చోట్ల కఠిన ఆంక్షలు విధించారు. ఇంఫాల్, కంగ్‌పోక్పి సరిహద్దులోని ఖమేన్‌లోక్‌లో హింస చెలరేగుతోంది. దాదాపు రెండు

- మిగతా 2వ పేజీలో

## డ్రగ్స్ కేసులో కబాలి నిర్మాత



హైదరాబాద్, జూన్ 14, (వాయిస్ టుడే): సినిమా పరిశ్రమకు చెందిన మరో కీలక వ్యక్తిని డ్రగ్స్ కేసులో పోలీసులు అరెస్ట్ చేశారు. డ్రగ్స్ కేసులో సినీ నిర్మాత కేపీ చౌదరిని సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. గత కొంత కాలంగా చౌదరి గోవాలో ఉంటున్నారు. ఆయన డగ్స్ వాడుతున్నట్టు తేలడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చౌదరి నుంచి కొకైన్ కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇటీవలే సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ ముఠాను పోలీసులు పట్టుకున్నారు. వీరి నుంచి పెద్ద ఎత్తున మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. వీరి నుంచి డ్రగ్స్ తీసుకుంటున్న వారి వివరాలను సేకరించారు. ఈ క్రమంలోనే డ్రగ్స్ వాడుతున్న కేపీ చౌదరిని అరెస్ట్ చేశారు. రజనీకాంత్ 'కబాలి' సినిమాకు కేపీ చౌదరి నిర్మాతగా వ్యవహరించారు. గోవా కేంద్రంగా దేశవ్యాప్తంగా డ్రగ్స్ సప్లయ్ అవుతున్నట్టు గతంలో పోలీసులు గుర్తించారు. హైదరాబాద్ డ్రగ్స్ సప్లయ్ మూలాలను గుర్తించిన పోలీసులు.. మోస్ట్ వాంటెడ్ డ్రగ్స్ కింగ్ పిన్ ఎడ్విన్ ను కూడా అరెస్ట్ చేశారు. అయితే తర్వాత బెయిల్ పై విడుదలయ్యాడు. అంతకు ముందే డ్రగ్స్ కింగ్ పిన్ గోవా హిల్టాప్ యజమాని డిసౌజాని హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. అయినప్పటికీ డ్రగ్స్ బిజినెస్ ఆగడం లేదు. డ్రగ్స్ వ్యాపారులు .. కొత్త పద్ధతుల్లో ప్రయత్నిస్తున్నారు. వీరికి నైజీరియన్ గ్యాంగులు సహకరిస్తున్నాయి. డ్రగ్స్ వినియోగదారుల నుంచి వాట్సాప్ కాల్స్, వాట్సాప్ చాటింగ్ ద్వారానే లావాదేవీలు జరుపుతారు. నైజీరియన్లు గోవాకు వివిధ మార్గాల ద్వారా డ్రగ్స్‌ను రవాణా చేసి, గోవా కేంద్రంగా దేశంలోని పలు ప్రాంతాలకు విక్రయిసున్నట్లుగా పోలీసులు

- మిగతా 2వ పేజీలో

## పైళ్ల ఆఫీసు, కార్యాలయంలో ఐటీ సోదాలు



హైదరాబాద్ , జూన్ 14, (వాయిస్ టుడే): భువనగిరి MLA పైళ్ల శేఖర్‌రెడ్డి ఇల్లు, కార్యాలయంలో ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్ నేత, భువనగిరి ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి నివాసం, ఆఫీసుల్లో సోదాలు జరుగుతున్నాయి. ఆయనతోపాటు బీఆర్ఎస్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఇంట్లో కూడా ఐటీ సోదాలు చేస్తోంది. అధికార పార్టీకి చెందిన ఎంపీ, ఎమ్మెల్యేల నివాసాల్లో ఐటీ సోదాలు కలకలం రేపుతున్నాయి. వీళ్లిద్దరి కంపెనీల్లో ఉదయం నుంచి ఐటీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న తెలంగాణ రాజకీయం ఇప్పుడు మరోసారి హీట్ ఎక్కింది. గురువారం అమిత్‌షా తెలంగాణలో పర్యటించనున్నారు. ప్రముఖులతో సమావేశం కానున్నారు. ఖమ్మంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. మరోవైపు బీజేపీ, బీఆర్ఎస్ మధ్య లోపాయికార ఒప్పందం కుదిరిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ టైంలో సడెన్‌గా జరిగిన ఐటీ రైడ్స్ తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. అధికార పార్టీ బీఆర్ఎస్‌కు చెందిన ప్రజాప్రతినిధుల ఇళ్లు, ఆఫీస్‌లు, వారి బంధువుల, సహచరుల నివాసాలపై కూడా ఐటీ కన్నేసింది. ఈ ఉదయం నుంచి మూకుమ్మడిగా సైలెంట్‌గా అధికారులు అటాక్ చేశారు. బీఆర్ఎస్‌కు చెందిన కొత్త ప్రభాకర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి ఇంట్లో సోదాలు జరుగుతున్నాయి. ఇళ్లు, కంపెనీలు, షాపింగ్ కాంప్లెక్స్‌లలో తనిఖీలు చేస్తున్నారు. ప్రస్తుతం ముగ్గురు ప్రజాపతినిధులపై జరుగుతున్న ఐటీ రైడ్స్ తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారాయి. కొత్త ప్రభాకర్ రెడ్డి మెదక్ ఎంపీగా ఉన్నారు. ఆయన ఇంట్లో వేకువజాము నుంచే తనిఖీలు ప్రారంభించారు.

- మిగతా 2వ పేజీలో

## బీఆర్ఎస్.. 'గ్రేటర్'.. ట్రబుల్స్?

(మొదటి పేజీ తరువాయి)

బస్తీల ప్రజలు పేర్కొంటున్నారు.

**ఆ నియోజకవర్గాలు ఎంఐఎంకే:**

ఇక.. గ్రేటర్‌లోని ఇతర నియోజకవర్గాలను పరిగణిస్తే.. ఎంఐఎం గెలిచిన ఏడు నియోజకవర్గాలను ఆ పార్టీకి రాసిచ్చినట్లే అనే అభిప్రాయాలు ఏ పార్టీ అధికారంలో ఉన్నా వినిపించే మాట. దీనికి బీఆర్ఎస్ కూడా భిన్నం కాదని.. ఈ నేపథ్యంలో గ్రేటర్ పరిధిలోని ఈ ఏడు నియోజకవర్గాల్లో పార్టీ అడుగు కూడా పెట్టకపోవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు.

ఇలా అన్ని నియోజకవర్గాలను పరిశీలిస్తే.. సిటింగ్‌లను కాపాడుకోవడం బీఆర్ఎస్‌కు పెద్ద సమస్యగా మారిందనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి.

**సిటింగ్‌లను మార్చాల్సిన ఆవశ్యకత:**

జీహెచ్ఎంసీలో ఇలాంటి పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పలు చోట్ల సిటింగ్‌లను మార్చే విషయంపైనా బీఆర్ఎస్ అధిష్ఠానం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆయా నియోజకవర్గాల్లో ఇప్పటికే యాక్టివ్‌గా ఉన్న ఇతర నేతలు, ప్రజలపై వారికున్న అభిప్రాయాలను తెలుసుకునే పని చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తనకు అత్యంత విశ్వసనీయులుగా భావించే వారికి సైతం టికెట్ నిరాకరించడానికి బీఆర్ఎస్ అధినేత సిద్ధమైనట్లు సమాచారం. వారికి ఎమ్మెల్యే సీటు బదులు, ఎన్నికల్లో విజయం తర్వాత మరో రకంగా ప్రయోజనం చేకూర్చుతారనే అభిప్రాయాలు సైతం వినిపిస్తున్నాయి.

మొత్తంగా చూస్తే.. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ప్రతిబింబించే గ్రేటర్ హైదరాబాద్‌లో గెలుపు విషయంలో ఈ సారి బీఆర్ఎస్ కత్తి మీద సాము చేయాల్సిన పరిస్థితులు ఏర్పడతాయనే విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి.ద

## మనస్సు, ఆత్మ చెప్పిన చోటే ఓటు వేయండి: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

శంకుస్థాపనలు చేశారు. సిరిసిల్లలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆరోగ్య తెలంగాణ దినోత్సవంలో పాల్గొన్నారు. గర్భిణులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువ జీతం పొందుతున్న ఉద్యోగులు తెలంగాణలోనే ఉన్నారన్నారు. తెలుగు రాష్ట్రాలు ప్రాంతాలుగా విడిపోయినా ప్రజలుగా కలిసే ఉందామని ఆనాడు చెప్పాం.. పురాతన దేవాలయ పునర్నిర్మాణానికి అడగగానే టీటీడీ నుంచి నిధులు కేటాయించి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్వయంగా శంకుస్థాపనలో పాల్గొనేందుకు ఇక్కడికి రావడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ కోరిక మేరకు కరీంనగర్ పట్టణంలో రూ.20 కోట్ల నిధులతో వేంకటేశ్వర ఆలయం నిర్మాణ పనులను ప్రారంభించామన్నారు. సిరిసిల్లలోని వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి రెండు కోట్లు, ఎల్లారెడ్డిపేటలో వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణానికి సుమారు రెండు కోట్లు ఇస్తున్నామని తెలిపారు.

## పైళ్ల ఆఫీసు, కార్యాలయంలో ఐటీ సోదాలు

(మొదటి పేజీ తరువాయి)

కొండాపూర్‌లోని లుంబిని ఎస్ఎల్ఎన్ స్ప్రింగ్స్ విల్లాస్‌లో ఎంపీ ఉంటున్నారు. ఆయన ఇంటితోపాటు ఆఫీసుల్లో కూడా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. పైళ్ల శేఖర్ రెడ్డి యాదాద్రి జిల్లాలో భువనగిరి ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన నివాసం, కంపెనీల్లో కూడా తనిఖీలు చేపట్టింది ఐటీ శాఖ. భువనగిరి, హైదరాబాద్ కొత్తపేట గ్రీన్ హిల్స్ కాలనీలోని ఆఫీస్, హిల్ ల్యాండ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, మెయిన్ ల్యాండ్ డిజిటల్ టెక్నాలజీస్ లిమిటెడ్‌లతోపాటు మొత్తం 12 చోట్ల సోదాలు కొనసాగుతున్నాయి. ఈ రెండు కంపెనీలకు శేఖర్ రెడ్డి భార్య వనిత డైరెక్టర్‌గా ఉన్నారు. ఒక్క ఎమ్మెల్యే నివాసాలు, బంధువుల ఇళ్లు, ఆఫీస్‌లపై సోదాల కోసమే 30 టీంలు పని చేస్తున్నాయి. మర్రి జనార్ధన్ రెడ్డి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయనకు చెందిన షాపింగ్ మాల్‌పై ఐటీ శాఖ గురిపెట్టింది. కేపీహెచ్‌బీ కాలనీలోని జేసీ బ్రదర్స్‌లో ఐటీశాఖ రైడ్స్ చేసింది. ఉదయం 6 గంటల నుంచి సోదాలు కొనసాగుతున్నాయి. హిల్ ల్యాండ్ టెక్నాలజీస్ కంపెనీ, మెయిన్ ల్యాండ్ డిజిటల్ టెక్నాలజీస్‌లో సహా పలు కార్యాలయాల్లో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. మొత్తం 70 ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి.. 12 చోట్ల ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లోని ఆయన ఇల్లు, ఆఫీసుల్లో ఇవాళ ఉదయం నుంచి తనిఖీలు జరుగుతున్నాయి. అలాగే శేఖర్ రెడ్డి సిబ్బంది ఇంట్లో కూడా సోదాలు జరుపుతున్నారు.ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి భార్య వనితా హిల్ ల్యాండ్ టెక్నాలజీస్, మెయిన్ ల్యాండ్ డిజిటల్ టెక్నాలజీస్ కంపెనీలకు డైరెక్టర్‌గా ఉన్నారు. కొత్తపేట, గ్రీన్ హిల్స్ కాలనీలో ఉన్న కార్యాలయాలతో పాటు భువనగిరిలోనూ ఐటీ అధికారులు సోదాలు చేస్తున్నారు. ఐటీ జాయింట్ కమిషనర్ నేతృత్వంలో ఎమ్మెల్యే నివాసంలో తనిఖీలు చేస్తున్నారు. దీంతో ఆ వ్యాపార నగదు లావాదేవీలకు సంబంధించి ఐటీ అధికారులు ఆరా తీస్తున్నారు.తీర్థ గ్రూప్ పేరుతో రియల్ ఎస్టేట్, మైనింగ్, సోలార్ ఎనర్జీ, లిథియం బ్యాటరీల వ్యాపారాలు చేస్తున్నారు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి. హైదరాబాద్‌తో పాటు కర్నాటకలో పలు రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులను తీర్థ గ్రూప్ పూర్తి చేసింది. సౌత్ ఆఫ్రికాలోనూ తీర్థ గ్రూప్ మైనింగ్ వ్యాపారం చేస్తోంది. దీంతో ఐటీ అధికారులు ఐటీ చెల్లింపుల అవకతవకలపై ఆరా తీస్తున్నారు.శేఖర్ రెడ్డిపై జరుగుతున్న ఐటీ దాడులతో బీఆర్ఎస్ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. ఆయన అనుచరులు, బీఆర్ఎస్ కార్యకర్తల్లో ఈ తనిఖీలతో టెన్షన్ మొదలైంది.

## మణిపూర్‌లో అర్ధరాత్రి జరిగిన హింసలో 9 మంది మృతి

(మొదటి పేజీ తరువాయి)

రోజులుగా ఇక్కడి వాతావరణం వేడిగానే ఉంది. ఇప్పటి వరకూ మణిపూర్‌లోని హింసాత్మక ఘటనల కారణంగా దాదాపు 100 మంది చనిపోయినట్టు అంచనా. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవల్ని బంద్ చేశారు. కొన్ని చోట్ల ఆందోళనకారులు వాహనాలకు నిప్పు పెడుతున్నారు. ఇళ్లపై దారుణంగా దాడులు చేస్తున్నారు. ఒకరినొకరు కాల్చుకుంటున్నారు. ఎక్కడ చూసినా భయానక వాతావరణమే కనిపిస్తోంది.అటు కేంద్రమంత్రి అమిత్‌షా ఎప్పటికప్పుడు ఇక్కడి పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ...మణిపూర్ సీఎం బైరెన్ సింగ్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న హింసపై పూర్తి స్థాయిలో ఓ రిపోర్ట్ తయారు చేసి అమిత్‌షాకి పంపుతానని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 349 రిలీఫ్ క్యాంప్‌లు ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకూ 4,537 ఆయుధాలను దొంగిలించారు ఆందోళకారులు. వీటిలో 990 ఆయుధాలను పోలీసులు రికవర్ చేసుకున్నారు. శాంతి భద్రతలు కాపాడేందుకు అవసరమైన చర్యలన్నీ తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. పోలీసులతో పాటు భద్రతా బలగాలూ నిఘా పెడుతున్నాయి. జాయింట్ కూంబింగ్ ఆపరేషన్ చేపడుతున్నాయి. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మణిపూర్ పర్యటనకు వెళ్లి అక్కడి అధికారులతో కీలక సమావేశాలు నిర్వహించారు. పరిస్థితులు సమీక్షించారు. ఈ క్రమంలోనే పూర్తి స్థాయిలో విచారణ జరిపేందుకు ఓ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. హైకోర్ట్ రిటైర్డ్ జడ్జ్ నేతృత్వంలో ఈ కమిటీ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు."మణిపూర్‌లోని పరిస్థితులను గమనించాను. సీఎం బైరెన్ సింగ్‌తో మాట్లాడాను. మణిపూర్‌లో శాంతియుత వాతావరణం నెలకొనేలా చేయడమే మా లక్ష్యం. నేను గమనించిన ప్రతి విషయాన్నీ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకి వివరిస్తాను. అవసరమైన చర్యలు తీసుకునేలా నా వంత ప్రయత్నం చేస్తాను"

# భవిష్యత్తులో కరోనాను మించిన వైరస్‌లు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. అప్పటి నుంచి ఎమర్జెన్సీగా పరిగణనలోకి తీసుకొని ఆరోగ్యశాఖను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. 2014లో వైద్యశాఖ బడ్జెట్ రూ.2 వేల కోట్లు ఉండగా, 2023లో రూ.12 వేల కోట్లు కేటాయించామని తెలిపారు. ఆక్సిజన్ కోసం కేంద్రాన్ని అడగకుండా మనమే తయారు చేసుకుంటున్నామని, గతంలో ఆస్పత్రుల్లో వందల సంఖ్యలోనే ఉన్న పడకలను వేల సంఖ్యకు పెంచుకున్నామని వివరించారు. కొవిడ్ సమయంలో గాంధీ ఆస్పత్రిలో అత్యుత్తమమైన వైద్యం అందించి ఎన్నో ప్రాణాలను కాపాడారని, ప్రైవేట్ ఆస్పత్రుల్లో పట్టించుకోని కేసులను ఇక్కడ నయం చేశారని అభినందించారు. ఆస్పత్రిలో బెడ్ అందుబాటులో లేనప్పుడు డాక్టర్లు రోగిని వెనక్కి పంపించకుండా కింద పడుకోబెట్టి అయినా వైద్యం చేస్తారని, మీడియా దీనిని అర్థం చేసుకోకుండా డాక్టర్ల నిర్లక్ష్యం అంటూ వార్తలు రాస్తుందని తప్పుబట్టారు.

**ప్రజా సంబంధాలు పెంచుకోవాలి..**

డాక్టర్లు సరిగా పనిచేయడం లేదనే విమర్శ తొలగిపోయేలా పనితీరు మార్చుకోవాలని సీఎం కేసీఆర్ సూచించారు. ప్రజా సంబంధాలు (పీఆర్) పెంచుకోవాలన్నారు. పోలీస్ ప్రొఫైల్‌ను పూర్తిగా మార్చి..




ఫ్రెండ్లీ పోలీసగా మార్చామని, ఏసీపీ, డీపీసీ, సీపీ అందరూ తమ వద్దకు వచ్చే ప్రజలతో మంచిగా మాట్లాడుతున్నారని తెలిపారు. ఈ విషయంలో చాలా మంది తమను ప్రశంసిస్తున్నారని చెప్పారు. వైద్య శాఖలో కూడా మార్పులు రావాలన్నారు. కరోనా లాంటి మహమ్మారి మళ్లీ వచ్చినా ప్రజలకు మేమున్నామనే ధైర్యాన్ని డాక్టర్లు కల్పించాలని సీఎం కోరారు. వైద్యారోగ్య శాఖలో ప్లానింగ్ ఇంకా మెరుగ్గా ఉండాలని, కొత్త భవనాలు, నూతన పరికరాలు తేవడమే కాకుండా అవి ప్రజలకు ఉపయోగడేలా చూడాలన్నారు. మారుమూల జిల్లాల్లో వైద్యసేవలందించే డాక్టర్లు కోరినట్లుగా వారికి నిబంధనలు సడలించామని, అదనపు అలవెన్సులు అందిస్తున్నామని గుర్తు చేశారు. వైద్యులు సైతం ఎప్పటికప్పుడు కొత్త ఆవిష్కరణలు, కొత్త అంశాల గురించి తెలియజేయాలన్నారు. ఆరోగ్య సదుపాయాలు సమృద్ధిగా ఉంటే మహమ్మారులు రావన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా ఉస్మానియా, గాంధీ తప్ప వేరే ఆస్పత్రులే లేవన్నారు. ఇప్పుడు ఆరోగ్య తెలంగాణ కోసం ఒక్కో అడుగు ముందుకు పడుతోందని తెలిపారు. వైద్య విద్య చదివేందుకు ఎక్కడికో వెళ్లి కష్టాలు పడకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాలో మెడికల్ కాలేజీలను కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను సీఎం కేసీఆర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ శాంతికుమారి, మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, ప్రశాంత్‌రెడ్డి, తలసాని, ఎంపీ కేశవరావు, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొన్నారు.

# శిరీషది హత్యేనని తేల్చిన పోలీసులు

హైదరాబాద్, జూన్ 14, (వాయిస్ టుడే): తెలంగాణ వ్యాప్తంగా సంచలనం రేపిన వికారాబాద్ జిల్లా పరిగి మండలం కాళ్లాపూర్ గ్రామానికి చెందిన 19 ఏళ్ల శిరీష మృతి కేసును పోలీసులు ఛేదించారు. ఇంట్లో జరిగిన గొడవనే హత్యకు కారణం అని పోలీసులు తేల్చారు. మద్యం మత్తులో శిరీష బావ, అతని ఇద్దరు స్నేహితుల సాయంతో హత్య చేసినట్లు గుర్తించారు. శిరీష చనిపోయినప్పటి నుంచి గ్రామస్థులంతా అది హత్యేనని చెప్పగా.. పోలీసులు శిరీష ఆత్మహత్య చేసుకుని ఉంటుందని భావించారు. కానీ చివరకు అసలు నిజం వెలుగులోకి వచ్చింది. మూడ్రోజులుగా శిరీష బావ అనిల్ నోరు మెదపడం లేదు. ఈక్రమంలోనే పోలీసులు అనిల్ కాల్ డేటాను పరిశీలించి.. విచారణ చేపట్టారు. శిరీష ఫోన్ స్విచ్ఛాఫ్ అయినప్పటి నుంచి అనిల్ ఎక్కువగా మాట్లాడిన అతడి ఇద్దరి స్నేహితులను అదుపులోకి తీసుకొని విచారించగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది. శిరీష చెప్పిన మాట వినడం లేదని.. ఎప్పుడూ ఫోన్ చూస్తూనే ఉంటుందని శిరీషతో అనిల్ గొడవ పడ్డాడు. అయితే బావతో వాదించడం ఇష్టం లేని ఆమె.. మరో గదిలోకి వెళ్లి ఆత్మహత్యాయత్నం చేసుకోబోయింది. వెంటనే అనిల్ గది తలుపులు పగులగొట్టి ఆమెను బయటకు తీసుకొచ్చాడు. అనంతరం అతను పరిగి వెళ్లిపోయాడు. తీవ్ర మనస్థాపానికి గురైన శిరీష బయటకు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. శిరీష ఇంట్లో నుంచి వెళ్లిపోయిన విషయాన్ని ఆమె తమ్ముడు.. అనిల్ కు ఫోన్ చేసి చెప్పాడు. అప్పటికే తన మిత్రులతో కలిసి అనిల్ ఫుల్లుగా మద్యం సేవించాడు. మరో బీర్ తీసుకొని స్నేహితుడితో కలిసి కాళ్లాపూర్ బయలుదేరాడు. గ్రామ శివారులో ఉన్న మైసమ్మ గుడి దగ్గర అతనికి శిరీష కనిపించింది. ఆగ్రహంతో శిరీషపై అనిల్ చేయి చేసుకున్నాడు. అక్కడే ఉన్న కుంటవైపు లాక్కెళ్లి వెంట తెచ్చుకున్న బీరు బాటిల్ ను పగులగొట్టిన అనిల్ స్నేహితుడు.. శిరీష కళ్లలో గుచ్చినట్లు సమాచారం. బాటిల్ గుచ్చడంతో అయిన గాయాలకు శిరీష కన్నీరుమున్నీరుగా విలపించింది. తనను వదిలేయమంటూ ఎంతగానో వేడుకుంది. మద్యం మత్తులో ఉన్న ఆ క్రూరులు.. మోకాళ్ల లోతు ఉన్న నీటి కుంటలో పడేశారు. ఆపై అనిల్ సహా అతని ఇద్దరు స్నేహితులు శిరీష చనిపోయే వరకూ ఆమెపైనే





నిల్చున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. అయితే శిరీష చనిపోయినట్లు నిర్ధారించుకున్న తర్వాత నిందితులు అక్కడి ఆనవాళ్లను మాయం చేశారు. కుంటలో పడేసి ఇంటికి వెళ్లిపోయారు.

ఆమె కనిపించడం లేదని వెతుకుతున్నట్లుగా నాటకం ఆడడం ప్రారంభించారు. ఆపై పోలీసులకు ఫిర్యాదు చేయడం.. ఈ కథంతా జరగడం అందరికీ తెలిసిందే. అయితే ఇందుకు సంబంధించిన పూర్తి విషయాలను పోలీసులు వెల్లడించలేదు. పోలీసుల కస్టడీలోని ఇద్దరు నిందితులూ ఉన్నట్లు సమాచారం. మరికొన్ని గంటల్లో ఇందుకు సంబంధించిన పూర్తి విషయాలు వెలుగులోకి వస్తాయి. వికారాబాద్ జిల్లా పరిగి మండలం కాళ్లాపూర్ గ్రామానికి చెందిన 19 ఏళ్ల శిరీష.. శనివారం (జూన్ 10) రోజు రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లింది. ఎంతసేపు అవుతున్నా ఆమె ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో గాలించారు. తెలిసిన స్నేహితులు, బంధువులు అందరికీ ఫోన్ లు చేశారు. ఎక్కడా ఆమె ఆచూకీ లభ్యం కాలేదు. అయితే ఆదివారం రోజు ఉదయం గ్రామ సమీపంలోని నీటి కుంటలో శిరీష శవమై తేలింది. విషయం గుర్తించిన స్థానికులు.. కుటుంబ సభ్యులకు, పోలీసులకు తెలిపారు. హుటాహుటిన రంగంలోకి దిగిన పోలీసులు.. మృతదేహాన్ని బయటకు తీశారు. అయితే శిరీష మృతదేహంపై రక్తపు మరకలు ఉండడంతో ఆమెను ఎవరో హత్య చేసినట్లు భావించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా.. ఆమెది దారుణమైన హత్య అని తేలింది.

## డ్రగ్స్ కేసులో కబాలి నిర్మాత

(మొదటి పేజీ తరువాయి)

అనుమానిస్తున్నారు. హైదరాబాద్ డ్రగ్స్ వ్యవహారాలకు పూర్తి స్థాయిలో చెక్ పెట్టేందుకులు పోలీసులు ఇటీవలి కాలంలో భారీ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. మఖ్యంగా హైదరాబాద్‌లో డ్రగ్స్ కు అలవాటు పడిన వారిని గుర్తించి వారికి కౌన్సెలింగ్ ఇస్తున్నారు. వారిపై నిఘా పెడుతున్నారు. పట్టుబడిన నిందితులను ఎప్పటికప్పుడు పోలీసు కస్టడీకి తీసుకొని డ్రగ్స్ దందాకు సంబంధించిన మరిన్ని కీలక విషయాలు రాబట్టి.. అసలు సప్లయ్ చైన్ నడుపుతున్న వారిని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. హైదరాబాద్ ఎప్పుడు డ్రగ్స్ కేసు పట్టుబడినా టాలీవుడ్‌తో లింకులు కలుస్తున్నాయి. కేపీ చౌదరి కబాలికి నిర్మాతగా వ్యవహరించినా డ్రగ్స్ కు బానిసై.. తర్వాత అదే వ్యాపారం చేస్తున్నట్లుగా అనుమానిస్తున్నారు. ఈ వ్యవహారంలో మొత్తం లింకులు బయటకు తీసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

## నైజీరియాలో ప్రమాదం... 100 మంది దుర్మరణం

హైదరాబాద్, జూన్ 14, (వాయిస్ టుడే):నైజీరియాలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ పడవ మునిగిపోయి దాదాపు 103 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో చిన్నారులూ ఉన్నారు. పడవ ఓవర్‌లోడ్ అవడం వల్ల నది మధ్యలో బోల్తా పడిపోయింది. రెస్క్యూ టీమ్‌తో పాటు పోలీసులు...గల్లంతైన వారి కోసం గాలిస్తున్నారు. ఇప్పటి వరకూ 100 మందిని గుర్తించి రక్షించినట్టు అక్కడి అధికారులు వెల్లడించారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు గల్లంతైనట్టు తెలుస్తోంది. ఓ పెళ్లికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో పడవలో దాదాపు 5 గ్రామాలకు చెందిన ప్రయాణికులున్నారు. క్వారా రాష్ట్రంలోని నదిలో పడవ బోల్తా పడింది. దీనిపై ఆ రాష్ట్ర గవర్నర్ స్పందించారు. "పడవ మునిగిపోయిన ఘటనలో ఇంకా చాలా మందిని గుర్తించాల్సి ఉంది.

## లండన్‌లో తెలంగాణ యువతి దారుణ హత్య



హైదరాబాద్, జూన్ 14, (వాయిస్ టుడే): ఉన్నత చదువుల కోసం లండన్‌లో ఉంటున్న రంగారెడ్డి జిల్లాకు చెందిన ఓ యువతిని బ్రెజిల్‌కు యువకుడు చంపేశాడు. బ్రాహ్మణపల్లికి చెందిన 27 ఏళ్ల తేజస్విని రెడ్డి లండన్‌లో ఎంఎస్ చేస్తున్నారు. మిత్రులతో కలిసి ఉంటున్నారు. ఆమెపై రాత్రి బ్రెజిల్‌కు చెందిన యువకుడు కత్తితో దాడి చేశాడు. ఆమెతోపాటు ఫ్రెండ్‌పై కూడా నిందితుడు అటాక్ చేశాడు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం బ్రాహ్మణపల్లికి చెందిన తేజస్విని.. లండన్‌లో ఎమ్మెస్ చదువుతోంది. తండ్రి అనారోగ్యం కారణంగా ఆరునెలల క్రితమే ఇంటికి వచ్చి తిరిగి వెళ్లిపోయింది. అంతలోనే తేజస్విని మరణవార్త వినాల్సి వస్తుందని ఊహించలేదంటూ కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మరో రెండు నెలల్లో కోర్సు పూర్తి చేసుకుని ఇంటికి రావాల్సి ఉన్న తమ బిడ్డ ఇక లేదనే నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. తేజస్విని కుటుంబాన్ని ఓదార్చడం ఎవరి వల్లా కావడం లేదు.తేజస్వినికి సంబంధాలు కూడా చూస్తున్నారు కుటుంబసభ్యులు. అంతలోనే దారుణం జరిగిపోయిందంటూ గుండెలు బాదుకుంటున్నారు. దీంతో బ్రహ్మణపల్లిలో విషాదం చోటుచేసుకుంది.ఈ దుర్ఘటనలో తీవ్ర గాయాలపాలైన తేజస్విని చనిపోయారు. ఆమె స్నేహితురాలు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రెండు నెలల క్రితమే తేజస్విని లండన్ వేళ్లారు.

# 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్‌లో!



జీడిమెట్ల, జూన్ 14 : "బీజేపీ కార్పొరేటర్లు మాతో టచ్‌లో ఉన్నారంటూ కేసీఆర్ కొడుకు అంటున్నడు. ఆయనకు తెలియదేమో 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారు" అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ మాదిరిగా రాజకీయ వ్యభిచారం చేసే పార్టీ బీజేపీ కాదన్నారు. బీజేపీలోకి రావాలంటే పదవులకు రాజీనామా చేయాల్సిందేనని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కూన శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని పార్టీ రాష్ట్ర వ్యవహారాల బాధ్యుడు తరుణ్ ఛుగ్, ఎంపీ లక్ష్మణ్‌తో కలిసి సంజయ్ బుధవారం రాత్రి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సంజయ్ మాట్లాడుతూ ధరణి వల్ల లాభపడింది కేసీఆర్ కుటుంబమేనన్నారు. కేసీఆర్ వేసిన శిలాఫలాకాలతో ఉస్మానియా ఆస్పత్రిని నిర్మించుకోవచ్చని చెప్పారు. బీఆర్ఎస్ కార్యాలయాలను సెటిల్‌మెంట్లు, దోచుకోవడానికే ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ బీఆర్ఎస్ నెరవేర్చలేదన్నారు. ఈసారి కారు గుర్తు మీద ఏ ఒక్కరూ గెలవరని జోస్యం చెప్పారు. 5 నెలల్లో ప్రభుత్వం కూలిపోతుందని తెలిసే, ముందుగా కాంట్రాక్టులు ఇచ్చి కమీషన్లు దండుకునే పనిలో ముఖ్యమంత్రి ఉన్నారని ఆరోపించారు. దోచుకున్న సొమ్ముతో విదేశాలకు పారిపోవడానికి సిద్ధమవుతున్నారన్నారు. ఐదు నెలల్లో కేసీఆర్ సర్కారు కూలిపోవడం, బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని తరుణ్‌ఛుగ్ అన్నారు. త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం దోచుకుంటోందన్నారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యం నడుస్తోందని ఆరోపించారు. సీఎం కేసీఆర్ సచివాలయానికి రావాలంటేనే భయపడుతున్నారని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆయనకు గుణపాఠం చెబుతారని అన్నారు. లక్ష్మణ్ మాట్లాడుతూ.. బీఆర్ఎసది 30 శాతం కమీషన్ ప్రభుత్వమన్నారు. ఎన్నికలు వస్తుంటే కేసీఆర్‌కు ఎస్సీ, ఎస్టీ, బీసీలు గుర్తుకొస్తారని ఎద్దేవా చేశారు. మోదీ ప్రభుత్వంలో 27 మంది బీసీలతో పాటు 5 మంది మైనారిటీ మంత్రులుగా ఉన్నారని గుర్తుచేశా

# ఆరోగ్య, వైద్యరంగంలో దేశానికి దిక్సూచి తెలంగాణ

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**ఘనంగా తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలు**

**250 మంది గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ**



రామచంద్రాపురం: ఆరోగ్యం, వైద్యం, మహిళా సంక్షేమ రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు దేశానికి దిక్సూచిగా మారుతున్నాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో నేను రాను బిడ్డ సర్కారు దవఖానకు అన్న పరిస్థితుల నుండి కార్పోరేట్ వైద్యానికి దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం లభిస్తుందన్న దీమా ప్రజలకు కల్పించిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా..13వ రోజైనా బుధవారం రామచంద్రాపురం పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన పటాన్చెరు నియోజకవర్గ స్థాయి తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సమున్నత లక్ష్యంతో వైద్య రంగం బలోపేతానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బస్తీల్లోని ప్రజలు చిన్నచిన్న అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు గురికాకుండా ఉండేందుకు వారి చింతకే బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయడంతో పాటు 55 రకాల పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు. వీటితోపాటు ప్రధాన ఆస్పత్రిలో దయాగ్నొస్టిక్ హబుల్ ఏర్పాటు చేసి భారీ ఖర్చుతో కూడిన వైద్య పరీక్షలు సైతం ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో దయాగ్నొస్టిక్ కేంద్రంతో పాటు, జిహెచ్ఎంసి, మూడు మున్సిపాలిటీల పరిధిలో బస్తీ దవఖానాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు పోషకాహార లోపం ఉండకూడదన్న సమున్నత లక్ష్యంతో దేశంలోని మొట్టమొదటిసారిగా 2800 రూపాయల వ్యయం చేసి ప్రతి గర్భిణీ స్త్రీ కి న్యూట్రిషన్ కిట్ ను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ కి రెండు సార్లు ఈ కిట్ ను అందించడం జరుగుతుందని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల రేటు పెంచేందుకుగాను ప్రభుత్వం ఆడపిల్ల పుడితే 13,500, మగ పిల్లాడు పుడితే 12,500 అందిస్తూ వారికి ఆర్థికంగా అండగా నిలుస్తోందని తెలిపారు. బిడ్డ కడుపులో ఉన్ననాటి నుండి వివాహం వరకు అన్ని విషయాల్లో ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. పటాన్చెరు నియోజకవర్గంలో ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఇటీవల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మంజూరు చేసిందని, ఇందుకు సంబంధించి టెండర్ పనులు పూర్తయ్యాయని త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య రంగానికి దశా దిశగా మారిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం 250 మంది గర్భిణి స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. తదనంతరం ఉత్తమ ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతులుగా అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీలు ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, కుమార్ గౌడ్, సుధాకర్ రెడ్డి, పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, కంటి వెలుగు జిల్లా ఇన్చార్జి డాక్టర్ మనోహర్ రెడ్డి, పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి డాక్టర్ శ్రీనివాస్, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## చిరు వ్యాపారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్పల్లి: నిరుపేదలకు బిజెపి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు బోయిన్ పల్లి - 119 డివిజన్ లో గత వారం కిందట భరోసా యాత్ర నిర్వహిస్తుండగా రోడ్డు వెంబడి చిరు వ్యాపారులు సైకిళ్లపైన రిక్షాల పైన తోపుడుబండ్ల పైన పోట్టకూటికోసం కూరగాయలు పండ్లు అనేక రకాల వ్యాపారాలు చేసుకుంటూ వారి జీవనం కొనసాగిస్తున్నారు. వ్యాపారం చేస్తున్న సమయంలో ఎండకు, వానకు చాలా ఇబ్బంది పడుతున్నమని భరోసా యాత్ర చేస్తున్నటువంటి వడ్డేపల్లి రాజేశ్వరరావు కి వారు పడుతున్న ఇబ్బందులను తెలియజేశారు. వారికి ఇచ్చిన మాట ప్రకారం పెద్ద గొడుగులను సొంత కర్చులతో తయారు చేయించి వారికి అందించారు. ఇంటి ఇంటికి బిజెపి భరోసా యాత్ర 15'వ రోజు శ్రీ సాయి ఎంక్లవ్ కాలనీ నుంచి ప్రారంభించుకుని కాలనీలోనీ రోడ్ నెంబర్ 5,6,7,8 వీధుల్లో తిరుగుతూ ఓల్డ్ బోయిన్పల్లి లాస్ట్ బస్ స్టాప్ వద్ద గల వార్డు ఆఫీస్ వరకు కొనసాగింది. ఇక్కడ ప్రధాన సమస్య అస్తవ్యస్తమైనటువంటి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లైన్ పనులు, ముందస్తు ప్రణాళిక లేకుండా రోడ్లను తవ్వి వేసి డ్రైనేజీ లైన్ లను తవ్వేసి రోడ్లు వేయకుండా వదిలేశారు అని ప్రజలు వారు పడుతున్న ఇబ్బందులను తెలియజేశార్ను. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ వచ్చే వర్షాకాలం దృశ్య ఎలాంటి ముందస్తు ప్రణాళికలు తీసుకోకుండా రోడ్లను తవ్వేసి వదిలేశారు వర్షపు నీరు ఇళ్లల్లోకి వచ్చే అవకాశం ఉందని, అధికారులు వెంటనే స్పందించి త్వరగా రోడ్లు వేయించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని తెలియజేశారు. ఒక్కసారి అవకాశం ఇస్తే ప్రజల సమస్యలు తీర్చి కూకట్ పల్లినీ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ భరోసా యాత్రలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్కనపల్లి సూర్యారావు, నాయినేని సూర్యప్రకాశ్ రావు, శరన్ కుమార్, కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య దినోత్సవ సంబరాలు



జూబ్లీహిల్స్ జూన్ 14 (వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ శాసనసభ్యులు భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవం కార్యక్రమాన్ని బోరబండ డివిజన్ జయశంకర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గోపినాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల పక్షపాతి అని ఏ పథకం పెట్టిన పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశ పెడతారని పేద ప్రజల ఆరోగ్యంగా ఉండాలని వైద్యం వారికి అందుబాటులో ఉండాలని 900 కోట్ల రూపాయలతో 1000 పడకల సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి ఎర్రగడ్డ లో నిర్మిస్తున్నామని బస్తి ప్రజలకు అందుబాటులో ఉండేలాగా బస్తి దవాఖానను ఏర్పటు చెయ్యడం జరిగిందని అన్నారు ఈ బస్తి దవాఖానలో ఉచిత వైద్యంతో పాటు ఎటువంటి పరీక్షలైనా ఉచితంగా చేస్తారని మందులు కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ ను ప్రారంభించి గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేసారు. కేసీఆర్ కిట్ బాలింత స్త్రీలకు అందచేస్తున్నామని అన్నారు, కంటి వెలుగు కార్యక్రమం ధ్వరా ఉచితంగా కళ్లదలు పంపిణీ చేసామని మరియు ఉచితంగా ఆపరేషన్ కూడా చేయించామని, అంతే కాకుండా కరోనా లాంటి కష్టకాలంలో మీరు చేసిన సేవలను మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి హెచ్ ఓ డాక్టర్ అనురాధ స్తానిక కార్పొరేటర్లు రాజకుమార్ పటేల్, దేదీప్య రావు, సి ఎన్ రెడ్డి, నాయకులు విజయకుమార్, విజయసింహ, సిరాజ్, షరీఫ్, దేవమణి నజీర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వయంకృషితో ప్రయత్నిస్తే ఉన్నత శిఖరాలకు

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్**

పటాన్ చెరు(వాయిస్ టుడే): పటాన్ చెరువు మండలం చిట్కుల్ గ్రామం డిఫెన్స్ కాలనీలో జానికి శ్రీను భవ్య బేకర్స్ షాపును ఆయన ప్రారంభించారు స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొని ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగారని అలాంటివారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఇలాంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలు కల్పించి ఎదిగేందుకు అవకాశం కల్పిస్తుందని ఆయన తెలిపారు ఇలాంటివారిని వెన్నంటి ప్రోత్సహించేందుకు తాను ఎప్పుడూ ముందుంటానని ఆయన తెలిపారు నేటి యువత మార్గదర్శకంగా మారాలని ఆయన చెప్పారు. యువత తలుచుకుంటే ఏదైనా చేయవచ్చని ఆయన చెప్పారు యువత నా వెంట ఉంటే మరిన్ని విజయాలు సాధిస్తానని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో మహేష్, సత్యా నారాయణ, మురళీ, నరేష్,ప్రశాంత్,బాలకృష్ణ, %చీవీ=% యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## పటాన్చెరు మండలం ఇస్నాపూర్‌లో బీరప్ప దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన



పటాన్చెరు: పటాన్చెరు నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలతో పాటు పురాతన దేవాలయాల జీర్ణోద్ధరణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడలో సొంత నిధులతో జీర్ణోద్ధారణ చేసిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రధాన అర్చకులు నర్సింహాచారి అధ్వర్యములో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని, ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## విజిట్ ఫస్ట్ డయాగ్నస్టిక్ సెంటర్ ను ప్రారంభోత్సవం చేసిన కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్



బోడుప్పల్, జూన్ 15 (వాయిస్ టుడే): బోడుప్పల్ నగరపాలక సంస్థ యందలి గల రాధిక నగర్లో ఒకటో డివిజన్ పరిధిలో విజిట్ ఫస్ట్ డయాగ్నస్టిక్స్ సెంటర్ ను కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం జరిగిన పూజలు యాజమాన్యంతో కలిసి పాల్గొనడం కార్పొరేటర్ కి యాజమాన్యం శాలువాతో సత్కరించడం జరిగింది వారు మాట్లాడుతూ డయాగ్నస్టిక్ సెంటర్ యాజమాన్యం ప్రజలకు నాణ్యమైన సేవలు అందుబాటు ధరలతో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా డయాగ్నస్టిక్స్ యాజమాన్యం టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అంబర్పేట్‌లో ఘనంగా వైద్య ఆరోగ్య దినోత్సవం వేడుకలు

**పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**

అంబర్ పేట, జూన్ 14(వాయిస్ టూడే): వైద్యరంగంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు వినియోగించుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని అంబర్ పేట లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని బాలింతలకు కేసీఆర్ కిట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ బస్తీ దవఖానాల పేరుతో పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారనీ అన్నారు. అడగకుండానే పేదల కష్టాలను తీరుస్తున్న కేసీఆర్ ను ప్రజలు గుండెల్లో పెట్టుకొని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు, జిహెచ్ఎంసి అధికారులు మరియు బిఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, ఎర్రబోలు నరసింహారెడ్డి,అనిల్ పాల్గొన్నారు.



## వైద్య ఆరోగ్య శాఖ సేవలు మరువలేని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ జూన్ 14 (వాయిస్ టుడే) : తెలంగాణ దాషాబ్ది ఉత్సవాలో భాగంగా ఈ రోజు రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉప్పర్పల్లి లోని సామా భూపాల్ రెడ్డి ఫంక్షన్ లో వైద్య ఆరోగ్య అధికారులకు ఆశ వర్కు ఏఎన్ఎం నర్సులు డాక్టర్లు వైద్య సిబ్బందికి స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆర్డీవో చంద్రకళ మరియు ప్రజా ప్రతినిధులు వారికి సేవలను గుర్తిస్తూ సన్మానం మరియు బహుమతులను అందచేశారు, అందులో భాగంగా మణికొండ మున్సిపాలిటీ మణికొండ బస్తిదావఖానా ఏఎన్ఎం నర్సులు యాదమ్మ వారి సిబ్బందికి సన్మానం చేసిన మణికొండ మున్సి పాలిటి బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు కౌన్సిలర్స్ నవీన్ కుమార్ , పద్మారావు నాయకులు ఏర్పుల కుమార్, శ్రవణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## మన తెలుగింటి భోజనం ప్రారంభించిన కార్పొరేటర్

కూకట్పల్లి: హౌసింగ్ బోర్డ్లో బుధవారం నూతనంగా ప్రారంభించిన అమోఘం అద్భుతం రెస్టారెంట్ ను , కే పి హెచ్ బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ప్రారంభించారు,ఈ సందర్భంగా మందడి శ్రీనివాస్ రావు మీడియాతో మాట్లాడుతూ, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మహానగరంలో, సాఫ్ట్వేర్ ఉద్యోగులు మరియు ఇతర రంగాలలో పనిచేసే వారికి నాణ్యత ప్రమాణాలతో కూడిన భోజనం లభించక అనారోగ్య బారిన పడుతున్నారని, అందరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మంచి రుచికరమైన భోజనం చేసేందుకు మన తెలుగు ఇంటి భోజనం, వెసులుబాటు ధరలతో నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని అందిస్తోందని, దీనిని భోజన ప్రియులు మరియు ఆరోగ్యాభిలాషులు ప్రతి ఒక్కరూ తినే విధంగా అందిస్తున్నారని తెలిపారు. హోటల్ యాజమాన్యం దుర్గా ఫుడ్స్ ఫౌండర్ వాణి మీడియాతో మాట్లాడుతూ, మా వద్ద ఆరోగ్యానికి హాని కలిగించే కెమికల్ రంగులను వాడకుండా, సహజ సిద్ధ పద్ధతితో మన పూర్వీకులు వాడిన మసాలాలతో రుచికరమైన భోజనాన్ని తయారు చేస్తామని తద్వారా అందరికీ ఆరోగ్యంతో కూడిన భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మహిళలకి సముచితమైన స్థానము, ప్రాధాన్యత కల్పిస్తుంది

**- పీసీసీ సభ్యులు డా.సత్యం శ్రీరంగం**




కూకట్ పల్లి: మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు సముచితమైన స్థానము ప్రాధాన్యత కల్పిస్తుందని పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం అన్నారు. బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లోని రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి నివాసంలో పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం, జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజానోళ్ల లక్ష్మీ గార్ల చేతుల మీదుగా కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన మహిళా బ్లాక్ డివిజన్ కమిటీ అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. ఏ బ్లాక్ అధ్యక్షురాలు రమాదేవి, బి బ్లాక్ అధ్యక్షురాలు శోభ, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షురాలు విజయ లక్ష్మి, బాలానగర్ డివిజన్ అధ్యక్షురాలు రేణుక, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షురాలు క్రిష్ణవేణి, బాలాజీ డివిజన్ అధ్యక్షురాలు మారుతీ, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షురాలు భారతమ్మ నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మహిళలకి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటూ సమాన గౌరవాలిస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు మంత్రి మండలిలో మహిళలకి ఎక్కువ స్థానాలను ఇచ్చి గౌరవం కల్పించింది, వడ్డీ లేని రుణాలను మహిళలకు అందించింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తుచేశారు. మహిళలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరి కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరచాలని, మహిళలు రాజకీయాల్లో రాణించటానికి కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి కృషి చేసిందని, పెద్ద ఎత్తున మహిళలకి సహాయ సహకారాలు అందిస్తామని సత్యం శ్రీరంగం తెలియచేసారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
గురువారం 15 జూన్ 2023

## మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి భవనాలు కేటాయించాలి



మక్తల్ జూన్ 14 (వాయిస్ టుడే): మక్తల్ లో గత సంవత్సరం ఏర్పాటైన ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ కు సొంత భవనాలు నిర్మించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పిడిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి భాస్కర్ మాట్లాడుతూ.. మక్తల్ నియోజకవర్గం లో ఎన్నో ఉద్యమాలు నిర్వహించి సాధించుకున్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఇప్పటివరకు ఎటువంటి భవనాలను కేటాయించలేదు. అయితే గత సంవత్సరంలో అన్ని తరగతులు నిర్వహిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఈ సంవత్సరం దోస్తులు మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ వెబ్ ఆప్షన్ వస్తున్నది అయితే మక్తల్ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో వెబ్ ఆప్షన్ చేసుకున్నారు అలా చేసుకోవడం వల్ల విద్యార్థులకు ఈ నెల 16వ తారీకు సీట్ అలాట్మెంట్లు ఉంటుంది అయితే విద్యార్థులు ఎక్కడ వచ్చి సర్టిఫికెట్ సబ్మిట్ చేయాలో ఏ బిల్డింగ్ దగ్గరికి వెళ్ళాలో అనే అయోమయంలో విద్యార్థులు ఉన్నారు కనీసం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఉందని ఒక బోర్డు కూడా ఎక్కడ పెట్టలేదు కాబట్టి పాలకులు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి మక్తల్ డిగ్రీ కాలేజీకి భవనాలు కేటాయించి అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షురాలు సంధ్య జిల్లా సహాయ కార్యదర్శి బాలు జిల్లా నాయకులు అజయ్ సాయికుమార్ రాము, మనూష తదితరులు పాల్గొన్నారు



## వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

కరీంనగర్, జూన్ 14 (వాయిస్ టుడే): కొత్తపల్లి మండలం ఆసిఫ్ నగర్ గ్రామంలో అంగరంగ వైభవంగా స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ప్రాణ ప్రతిష్ట మరియు నవగ్రహ ప్రతిష్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం జరిగినాయి. మూడో రోజు స్వామివారి ప్రాణ ప్రతిష్ట మరియు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ మహోత్సవంలో కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ మాట్లాడుతూ ఈ మహోత్సవంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఇందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఈ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారులు సత్య వర్ధన్, విష్ణువర్ధన్, భానువర్ధన్, సంతోష్, అనిల్, సాయి, హరి, ఆదిత్య మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## పురమల్ల శ్రీనివాస్ కు మంత్రి గంగుల పరామర్శ

కరీంనగర్, జూన్ 14 (వాయిస్ టుడే): బొమ్మకల్ సర్పంచ్ పురమల్ల శ్రీనివాస్ ను రాష్ట్ర బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పరామర్శించారు. పురమల్ల శ్రీనివాస్ మాతృమూర్తి మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. బుధవారం కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ గ్రామంలో వారి నివాసంలో మల్లమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లమ్మ మృతి వివరాలను ఆయన కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆవిడ ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి గంగుల ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో నగర్ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు అంజధ్ అలి,నందేల్లి మహిపాల్, కర్ర సూర్య శేఖర్ తదితరులు ఉన్నారు.




## తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థ

నిర్మల్ జిల్లా( వాయిస్ టుడే) జూన్ 14: నిర్మల్ జిల్లా ఆగ్రో రైతు సేవ కేంద్రము డీలర్లకు వానకాలం సీజన్ 2023 పై అవగాన సదస్సు మరియు యాక్షన్ ప్లాన్ (ఫర్టిలైజర్ పెస్టిసిడ్స్ , సీడ్స్ , తెలంగాణ సిరి) గురించి ఈ రోజు సోన్ మండలం లోని కడ్తాల్ క్లస్టర్ రైతు వేదిక - నందు నిర్వహిచటం జరిగింది ఈ కార్ర్యక్రమానికి ముఖ్యఅతిథి గ నిర్మల్ జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ గారు మరియు నిర్మల్ డివిజన్ ADA వినయ్ బాబు మరియు ఆగ్రోస్ రీజినల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ గారు, TS% ఆగ్రోస్ నిజామాబాదు రీజియన్ DEO గీత గారు, నిర్మల్ జిల్లా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వికాస్ గారు జిల్లాలోని ఆగ్రో డీలర్లు పాలుగొనటం జరిగింది.

# శాంతిభద్రతల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యత

**జిల్లెల్ల చెక్ పోస్ట్ నుండి నంది కమాన్ వరకు 80 సీసీ కెమెరాల ఏర్పాటు**

**-జిల్లా ఎస్పీ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ కేంద్రంను ప్రారంభించిన**

**- ఐటీ శాఖ మంత్రి కేటీఆర్**



రాజన్న సిరిసిల్ల జూన్ 14 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు,సిరిసిల్ల పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ కెమెరాలు పోలీస్ కార్యాలయంలోని తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ ద్వార కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం

దేశంలోనే అత్యుత్తమ పోలీసింగ్ సేవలను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే అని మంత్రి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం అనేక విప్లవాత్మక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా హైదరాబాద్ లో కమాండ్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఏ మూలన ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా కనిపెట్టే పరిస్థితులు వున్నాయని, పోలీసుల ఆత్మగౌరవం పెరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందిస్తున్నది అన్నారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణనే ధ్యేయంగా పోలీసులు విధులు నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్రంలో పటిష్ట శాంతిభద్రతల కారణంగా రాష్ట్రానికి కొత్త పెట్టుబడులతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయని తెలిపారు.జిల్లాలో నేరాల నియంత్రణ కోసం వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు,సిరిసిల్ల పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ కెమెరాలు,నూతనంగా సింగరేణి వారి సహకారంతో తంగాలపల్లి మండలం జిల్లెల చెక్ పోస్ట్ నుండి సిరిసిల్ల, అగ్రహారం, నంది కామన్,వెంకట్రావుపల్లి బార్డర్ వరకు ఏర్పాటు చేసిన సిసి కెమెరాలని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేయడం జరిగిందని,కమాండ్ కంట్రోల్ ద్వారా జిల్లాలో ఎలాంటి సంఘటనలు జరిగినా సీసీ కెమెరాల ద్వారా గుర్తించవచ్చు అన్నారు. మంత్రి కేటీఆర్, జెడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, టెక్స్ టైల్, పవర్ లూమ్ కార్పోరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్, టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, రైతు బంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య,మున్సిపల్ చైర్మన్ జిందం కళ, పోలీస్ అధికారులు,టి-ఫైబర్ మేనేజిగ్ డైరెక్టర్, యజన్యం ఉన్నారు.



## ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా పుట్టబోయే బిడ్డ బాగుండాలనే న్యూట్రిషన్ కిట్

**భారతదేశంలోనే ప్రప్రధామంగా తెలంగాణలో అమలు**

**గర్భం దాల్చాక న్యూట్రిషన్ కిట్ .. బిడ్డ పుట్టిన తరువాత కేసీఆర్ కిట్**

**రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

కరీంనగర్, జూన్ 14 (వాయిస్ టుడే): పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో దేశంలోనే ప్రప్రథమంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన గొప్ప పథకం న్యూట్రిషన్ కిట్ అని రాష్ట్ర బిసి సంక్షేమ పౌర సరఫరాల శాఖా మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు.

జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రాంగణం లోని మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో బుధవారం రోజున కాంప్రెన్సివ్ లాక్టాషన్ మానేజ్మెంట్ సెంటర్ ను మరియు న్యూట్రిషన్ కిట్ పంపిణి కార్యక్రామాన్ని జిల్లా కలెక్టర్, నగర మేయర్ తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో పుట్టబోయే పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని, అమ్మ కాబోతున్న ప్రతి మహిళ రక్తహీనతను అరికట్టడానికి హార్లిక్స్, ఐరన్, సిరప్, ఖర్జూరం, నెయ్యి, పల్లి చిక్కి వంటి బలవర్ధకమైన పోషకాహారాలతో పాటు హర్లిక్స్ త్రాగడానికి కప్పు, వస్తువులను అమర్చుకోడానికి బాస్కెట్ మొత్తం 3వేల విలువగల న్యూట్రిషన్ కిట్ లను రెండవ మరియు మూడవ చెకప్ లు చేయించుకున్న తరువాత అందించుకోవడం జరుగుతుందని, ఎక్కడైన పుట్టిన బిడ్డ ల గురించి పథకాలను ఆయారాష్ట్రాలు ప్రవేశపెడితే, భారత దేశంలోనే మొట్టమొదటి పథకం కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ పథకమని మంత్రి కొనియాడారు. తెలంగాణ ఆవిర్భావానికి పూర్వ, ప్రస్తుతం అని బేరిజు వేసుకుంటే ప్రవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభించే వైద్యం పై ప్రజల్లో నమ్మకం పెరిగి, వైద్యంకోసం వచ్చేవారితో ప్రభుత్వ ఆసుపత్రులన్ని కిక్కిరిసిపోతున్నాయన్నారు. గతంలో విద్యకు, వైద్యానికి ఆదరణ లేక వ్యవస్థలు కుంటుపడిపోయాయని, తెలంగాణాను సాధించుకున్న తరువాత విద్య, వైద్య రంగాలకు అత్యంతప్రాదాన్యతను ఇవ్వడం జరిగిందని తెలిపారు. గర్భిణీలు కాన్పుకోసం ప్రైవేటు ఆసుపత్రులకు వెలితే వీపరీతంగా ఫీజులు వసూలు చేసె వారని, ఇప్పుడు ఒక్కరూపాయి కూడా కట్టాల్సిన అవసరం గాని ప్రసవం కోసం ఆపరేషన్ చేసే అవసరం లేకుండా నాణ్యమైన ఉచిత ప్రసవాన్ని చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అంతకుముందు మాతాశిశు కేంద్రంలో అనారోగ్యంతో పాలుపడని బాలింతల నుండి పాలతీసి నవజాతశిశువులకు ముర్రుపాలు పట్టించే ల్యాక్టేషన్ మానేజిమెంట్ యూనిటే, త్వరలో కాంప్పెన్సీవ్ లాక్టేషన్ మెనేజిమెంట్ సెంటర్ ను ప్రారంబించనున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో 20 మంది గర్బిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ లను అందించడంతో పాటు కెసిఆర్ కిట్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెటర్ ఆర్.వి. కర్ణన్, నగర మేయర్ వై. సనీల్ రావు, గ్రందాలయ చైర్మన్ పోన్న ఆనీల్, జిల్లా వైద్యాధికారి కే లలితాదేవి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపింటెండెంట్ డాక్టర్ ఎల్ కృష్ణ ప్రసాద్, ఆర్ఎంఓ డాక్టర్ జ్యోతి, డాక్టర్ అలీ, వైద్యులు, ఇతర సిబ్బంది పాల్గోన్నారు.



## భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మీద ఐటి దాడులను ఖండిస్తున్నాము

**బీబీనగర్ మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి**

బీబీనగర్, 14 జూన్, వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్రంలో శాసనసభకు త్వరలో ఎన్నికలు జరగనున్న తరుణంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ రాష్ట్ర అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధుల మీద ఐటి దాడులు చేయించడం అమానుషం. బీబీనగర్ మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి అన్నారు. భువనగిరి నియోజకవర్గం నుండి మచ్చలేని మహా నాయకుడిగా ఎదుగుతున్నటువంటి ఎటువంటి అవినీతి ఆరోపణలు లేని ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి గారు. చాలామంది పేద ప్రజలకు, విద్యార్థులకు ఆర్థికంగా సహాయపడిన వ్యక్తి పైళ్ళ శేఖర్ రెడ్డి.గ్రామాల అభివృద్ధికి, రైతుల కోసం పూడిన కాలువలను పునర్ వ్యవస్థీకరించడం కోసం తన సొంత డబ్బులను ఖర్చు చేసిన మహావ్యక్తి పైళ్ళ, శేఖర్ రెడ్డి గారుఆయన అన్నారు . భువనగిరి ప్రజలకే సమయాన్ని కేటాయిస్తూ పనిచేస్తున్న మహా నాయకుడిని పనికిమాలిన దాడులనుచేయడం దుర్మార్గమని వారు అన్నారు. చేస్తున్న వ్యాపారాలు ఎలాంటి అవకతవకలు లేకుండా చట్టబద్ధంగా,నిజాయితీగా చేస్తున్నారు.బిజెపి పార్టీ స్వార్ధ రాజకీయాల కోసం ఎన్నికల లబ్దికోసం భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి రెడ్డి ఇంటిపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేయాలనుకోవడం బిజెపి అవివేకం.వారు ఆవేదన వ్యక్తంచేశారు. బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులపట్ల ప్రజలకు తప్పుడు సంక్షేమ సంకేతాలు పంపాలన్న దుష్ట తలంపుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎంపీ లపై ఐటి దాడులు చేయడం అమానుషం. బిజెపి ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాష్ట్రంలో ప్రజాదరణ పొందలేక పోతుంది.బిజెపి గ్రాఫ్ రోజు రోజుకు పడిపోతున్న పడిపోతుండటంతో జీర్ణించుకోలేక ప్రజలను తప్పుదోవారి పట్టించడానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎంపీల ఇండ్లపై కేంద్ర ప్రభుత్వం ఐటి దాడులు చేయిస్తూ అధికారం దుర్వినియోగానికి పాల్పడుతుంది.ఎవరితో ఎన్ని దాడులు చేయించినా బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పైళ్ళ శేఖర్ రెడ్డిగారు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు.బిజెపి ప్రభుత్వంలో వ్యాపారం చేయడం కూడా నేరమెనా.బిజెపి కి నిజంగానే చిత్తశుద్ధి ఉంటే వ్యాపారలు చేస్తున్న అనేకమంది బిజెపి నాయకులపై కూడా దాడులు చేయించి నిజాయితీని చాటుకోవాలని బిజెపి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు..

## ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**- ఎమ్మెల్యే రమేష్ బాబు**

రాజన్న సిరిసిల్ల/ వేములవాడ 14 (వాయిస్ టుడే): వేములవాడ పట్టణంలో వికలాంగులతో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే రమేష్ బాబు.దేశంలోనే సంక్షేమం లో తెలంగాణ రాష్ట్రాన్ని పుట్టినిల్లుగా చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమాలు అందజేస్తూ వికలాంగుల ఇబ్బందులు తెలుసుకొని వారికి 3016 ఉన్న పెంక్షన్ ను మరో 1000రూపాయలు పెంచి 4016 రూపాయలు చేసారు. సంక్షేమం లో దేశం గర్వించదగ్గ రీతిలో ఉన్నామని అన్నారు. కౌన్సిలర్లు యాచమనేని శ్రీనివాసరావు, ఇప్పపూల అజయ్, సిరిగిరి చందు, జోగిని శంకర్, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## ఆమ్ ఆద్మీ పార్టీలో 20 మంది యువకుల చేరిక

నిర్మల్ జిల్లా(వాయిస్ టుడే) జూన్ 14: ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా కోఆర్డినేటర్ సయ్యద్ హైదర్ ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంకు చెందిన 20 మంది యువకులు ఆప్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సయ్యద్ హైదర్ వారికి ఆప్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సయ్యద్ హైదర్ మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా కేంద్రంలో చేస్తున్న సామాజిక సేవలను చూసి పార్టీలోకి వస్తున్నారన్నారు. నిర్మల్ లో ఆమ్ ఆద్మీ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. తమపై నమ్మకంతో పార్టీలోకి వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కార్యకర్తలు ముందుంటారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమ్ అద్మీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ వైద్యరంగం కొత్త రూపం దాల్చింది

**9 ఎండ్లలో ప్రజారోగ్య వ్యవస్థ దేశానికే ఆదర్శం**

**జిల్లాలో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీనీ ప్రారంభించిన**

**ఐటీ శాఖ మంత్రి కేటీఆర్**



రాజన్న సిరిసిల్ల,జూన్ 14 (వాయిస్ టుడే)తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సిరిసిల్ల పద్మ నాయక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమైక్య రాష్ట్రంలో ప్రజారోగ్యం అంటే గాలిలో దీపంలా ఉండేదని. స్వరాష్ట్రంలో ప్రభుత్వ వైద్యరంగం కొత్త రూపం దాల్చిందని మంత్రి కేటీఆర్ అన్నారు. 9 ఏళ్లకు ముందు ప్రజారోగ్య వ్యవస్థ, ప్రస్తుత ప్రజారోగ్య వ్యవస్థను పరిశీలిస్తే నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని మంత్రి కే తారక రామారావు అన్నారు.నాడు సర్కార్ దవాఖానా అంటే దైన్యం, నేడు ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్తే ఒక ధైర్యమని చెప్పారు. రాష్ట్రంలో వైద్యరంగంలో సంతరించుకున్న మార్పులను వివరించారు. ముఖ్యంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఆసుపత్రి, వేములవాడ ప్రాంతీయ వైద్యశాల లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన అధునాతన, ఖరీదైన పరికరాలు, వైద్య సేవలను వివరించారు.స్వరాష్ట్రంలో సిఎం కేసిఆర్ వైద్యరోగ్య వ్యవస్థ పటిష్ఠానికి అనేక చర్యలు తీసుకున్నారని తెలిపారు.

కేసీఆర్ కిట్ల నుంచి న్యూట్రిషన్ కిట్ల దాకా, డయాలసిస్ సెంటర్ల నుంచి డయాగ్నొస్టిక్ కేంద్రాల దాకా,ప్రతి ఆలోచన ప్రతిష్టాత్మకమని, ప్రతి నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ ప్రస్థానం దేశంలోనే ఒక సరికొత్త అధ్యాయమని పేర్కొన్నారు. సమైక్య రాష్ట్రంలో కవులు, జర్నలిస్ట్ లు ప్రభుత్వ ఆసుపత్రుల దుస్థితి పై వ్యగ్యంగా " నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు" అనే దశాబ్దాల దుస్థితి నుంచి "చలో పోదాం పదరో సర్కారు దవాఖానకు" అనే ధీమానిచ్చిన ధీరోదాత్తమైన నాయకత్వం తెలంగాణ సొంతం అని మంత్రి అన్నారు. జిల్లాకో మెడికల్ కాలేజీ సంకల్పం.. డాక్టర్ కావాలన్న విద్యార్థుల కలలను సాకారం చేసే మహాయజ్ఞం అని స్పష్టం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 166 కోట్లతో ముఖ్యమంత్రి కేసీఆర్ మెడికల్ కళాశాలను మంజూరు చేశారని ఈ సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభం కకానున్నట్లు తెలిపారు. అలాగే 36 కోట్ల రూపాయలతో నర్సింగ్ కళాశాలను కూడా మంజూరు చేశారన్నారు. వేములవాడ తిప్పాపూర్ లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం కూడా చేసుకున్నామన్నారు. తెలంగాణ మాజీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి స్వరాష్ట్రం తెలంగాణ ఏర్పడిన కొత్తలో తెలంగాణ ప్రభుత్వ ఆసుపత్రులలో ఇంటెన్సీ కేర్ యూనిట్ కూడా లేదని తెలిపిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా ఐసీయులు, డయాలసిస్ సెంటర్ లు, 100 పడకల ఆసుపత్రుల నిర్మాణం చేశామన్నారు. విద్య ,వైద్యంపై పేద ప్రజలు చేసే ఆర్థిక భారాన్ని తగ్గించగలిగామన్నారు. వైద్యంలో అధికంగా ఖర్చయ్యేది పరీక్షలు, మందులకేనని పేర్కొన్న మంత్రి ఆ ఆర్థిక భారాన్ని పేద ప్రజల పై తగ్గించేందుకు అధునాతన సౌకర్యాలతో తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్ లను ఏర్పాటు చేశామన్నారు . బస్తీ ప్రజల సుస్తీ నీ పోగొట్టేందుకు బస్తి దవఖానాలను కూడా ఏర్పాటు చేశామన్నారు.

ఇప్పటివరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో 22,309 మందికి కేసిఆర్ కిట్లను పంపిణీ చేశామన్నారు. తాజాగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. ఫలితంగానే నీతి అయోగ్ సూచీలో తెలంగాణ మూడవ స్థానంలో నిలిచింది అన్నారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా రూపొందించిన "కిరణమనే " కార్యక్రమం ఆశాకి రణంగా నిలుస్తుంది అన్నారు . ఇది ప్రజలందరికీ తెలిసేలా మీడియా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ మధ్యకాలంలో ఎక్కువమంది కార్డియాక్ అరెస్టులతో చనిపోతున్నారని... ఇలాంటి మరణాలను కనీస స్థాయికి తగ్గించేందుకు తెలంగాణలోని అన్ని జిల్లాలో సిపిఆర్ ట్రైనింగ్ ను ఇచ్చామన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2265 మందికి సిపిఆర్ శిక్షణ లను ఇచ్చామన్నారు. వైద్యం ,విద్యపై ప్రభుత్వపరంగా భరోసా ఇవ్వగలిగితే ప్రజలకు అన్ని వారి విధాలుగా మేలు జరుగుతుందన్నారు. తెలంగాణలో హనుమాన్ గుడి లేని ఊరు లేనట్టే కేసీఆర్ ప్రభుత్వ పథకమందని కుటుంబం లేదని ఆయన ఈ సందర్భంగా అన్నారు.కరోనా సమయంలో వైద్యులు తమ ప్రాణాలను పణంగా పెట్టి దేవుళ్ళ లాగా మారి ప్రజల ప్రాణాలను కాపాడారని వారందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అన్నారు. వైద్యులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు ఒకటిన్నర సంవత్సరాలు ప్రజలలో ధైర్యాన్ని నూరి పోస్తూ గొప్పగా పని చేశారని అభినందించారు.

## ఘనంగా తెలంగాణ ఆరోగ్య దినోత్సవం



నిర్మల్ జిల్లా(వాయిస్ టుడే) జూన్ 14: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఆరోగ్య శాఖ పాత్ర కీలకం కెసిఆర్ పాలనలో మారుమూల గ్రామాలకు చేరిన వైద్య సేవలు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు ఖానాపూర్ పట్టణంలోని జేకే ఫంక్షన్ హాల్లో జరిగిన తెలంగాణ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గారి నాయకత్వంలో అమలు చేస్తున్న విప్లవాత్మక పథకాలు, వినూత్న కార్యక్రమాలతో ప్రజావైద్యంపై ప్రజల్లో పెరిగిన నమ్మకం... స్వరాష్ట్రంలో తొమ్మిదేండ్లలోనే దేశానికి ఆదర్శంగా నిలిచిన వైద్యారోగ్య రంగం. అని వారన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఆరోగ్య శాఖ పాత్ర కీలకం పోషిస్తుంది అని సీఎం కెసిఆర్ పాలనలో మారుమూల గ్రామాలకు వైద్య సేవలు చేరుకున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మండల ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



## హైకోర్టు జడ్జిలకు ఆహ్వాన పత్రికను అందజేసిన న్యాయవాదులు

మెదక్ (వాయిస్ టుడే): మెదక్ పట్టణంలో కోర్టు సముదాయంలో జి ప్లస్ టు భవనం మంజూరైన సందర్భంగా బిల్డింగ్ శంకుస్థాపనకు ఈనెల 17న శంకుస్థాపన ప్రారంభోత్సవానికి గౌరవ హైకోర్టు జడ్జిలకు ఆహ్వాన పత్రికలు అందజేసిన మెదక్ జిల్లా న్యాయవాదులు మెదక్ పట్టణా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సిరిగే కరుణాకర్, సంయుక్త కార్యదర్శి గార్లపాటి సురేష్, పి పి ఫజల్, న్యాయవాదులు ప్రతా ప్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్, ఆకుల శ్రీనివాస్, రవి గౌడ్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## విద్యా, వైద్య రంగంలో జిల్లాలో కార్పొరేట్లకు కాలం చెల్లింది!

**-అరోగ్య తెలంగాణాగా వేగంగా అడుగులు!**

**-1 లక్షా 39 వేల మందికి కంటి పరీక్షలు**

**-నియోజకవర్గంలో వైద్య సిబ్బంది సేవలు మరువలేం**

**-ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు**

రాజన్న సిరిసిల్ల/ వేములవాడ జూన్ 14 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో నేడు ఆరోగ్య సంక్షేమ దినోత్సవం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వైద్య రంగంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని 33 జిల్లాలకు జిల్లాకో మెడికల్ కాలేజి మంజూరు చేసినందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నమని అన్నారు. రానున్న రోజుల్లో 6.20 కోట్లతో 32 ప్రైమరీ హెల్త్ సెంటర్లు నిర్మించబోతున్నామని, 9 పల్లె దవాఖానలు ప్రజలకు త్వరలో అందుబాటులోకి రానున్నాయి అని ఈ మధ్యనే వేములవాడ పట్టణంలో బస్తీ దవాఖానా ప్రారంభం చేసుకున్నామని, 22.50 కోట్లతో ఏరియా ఆసుపత్రి నిర్మించుకొని అద్భుతమైన సేవలు అందిస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో 1,39084 కంటి పరీక్షలు చేసామని 22 వేల మందికి అద్దాలు కూడా ఇచ్చామని అన్నారు. 2014-2015 సం.లో ప్రసవాలు 1132 ఇప్పుడు 2022-2023 లో 2061 ప్రసవాలు జరుతున్నాయని నియోజకవర్గంలో 9839 మందికి 9. 56 కోట్ల కెసిఆర్ కిట్లు అందించామని అన్నారు. కోవిడ్ మొదటి, రెండవ డోసుల్లో 101% సాధించామని, వేములవాడ నియోజకవర్గంలోని వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని వచ్చే వారంలో డయాలసిస్ సెంటర్ మరియు చిన్నపిల్లల సంరక్షణ కేంద్రాన్ని మంత్రి వర్యులు కేటీఆర్ గారితో ప్రారంభించుకోబోతున్నామని

తెలంగాణ వైద్యరంగంలో పెద్ద మార్పు వచ్చిందని విదేశాలలో విద్యా వైద్యానికి ఎలాంటి ప్రాధాన్యత ఉందో ఆ స్థాయిలో మన దగ్గర అమలు కాబోతుందని అన్నారు. 33 మెడికల్ కాలేజీలు వచ్చాయని పట్టుదల ఉన్న మన బిడ్డలు డాక్టర్లు అయ్యే అవకాశం ఉందని అన్నారు. విద్యా, వైద్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో కార్పోరేట్లకు కాలం చెల్లిందని అన్నారు. జెడ్.పి వైస్ చైర్మన్ ఒద్దినేని హరి చరణ్ రావు, మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి, ఎంపీపీలు భైరగోని లావణ్య, చంద్రయ్య గౌడ్,, జెడ్.పీ.టీ.సీలు యాస వేణి, మ్యాకల రవి, జిల్లా వైద్య అధికారి సుమన్ మోహన్ రావు, కౌన్సిలర్లు యాచమనేని శ్రీనివాసరావు, ఇప్పపూల అజయ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పథకాలు సాధించిన విద్యార్థులు



మక్తల్ జూన్ 14 (వాయిస్ టుడే): 2వ జాతీయ ఓపెన్ కరటే చాంపియన్ షిప్ గాజువాక విశాఖపట్నంలో జరిగినటువంటి జాతీయ స్థాయి కరాటే పోటీలలో మంచి క్రీడా ప్రతిభను కనబరిచి బంగారు పతకాలు, వెండి పథకాలు సాధించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మత్స్యకార సంఘ అధ్యక్షులు కోళ్ల వెంకటేష్ మాట్లాడుతూ. కరాటే సాధన చేయడం వలన మానసిక ఉల్లాసము, శారీర దారుఢ్యము ,సంఘంలో గౌరవము, అదేవిధంగా మంచి క్రమశిక్షణతో పాటుగా చదువులో చురుకుదనం అందుకొరకే ప్రతి ఒక్కరూ ఈ కరాటే శిక్షణ తీసుకోవాలని వారు తెలియజేశారు. అనంతరము బంగారు పథకాలు సాధించిన విద్యార్థులు: అఖిలా, కీర్తి ,మనీషా, వెండి పతకాలు: సాధించిన విద్యార్థులు వంశీ, అన్సర్ ,వినయ్, లను వారు మెడల్స్ మరియు సర్టిఫికెట్ అందజేశారు. వారు మాట్లాడుతూ డ్రాగన్ చోటు ఖాన్ కరాటే డు స్పోర్ట్స్ వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమర్ గారిని అభినందించారు. నిరంతరము కరాటేలో మంచి క్రమశిక్షణను నేర్పుతున్నటువంటి సలాంబిన్ ఉమర్ మరియు కరాటే చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్, టోర్నమెంట్ ఇంచార్జ్ ఎండి సలీం లను అభినందించారు. ఈ కార్యక్రమంలో రేడియంట్ పాఠశాల డైరెక్టర్ అంజి రెడ్డి , ప్రిన్సిపల్ బాల్ రెడ్డి, మరియు కరాటే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## బిజెపి మహ జన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం

**వేములవాడ అసెంబ్లీ స్థాయి మోర్చాల సమావేశం**

రాజన్న సిరిసిల్ల/ వేములవాడ జూన్ 14 (వాయిస్ టుడే): వేమువాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్ లో బిజెపి మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కుమ్మరి శంకర్ బిజెపి %ాజ% మోర్చ రాష్త్ర ప్రధాన కార్యదర్శి పాల్గొనడం జరిగింది, సమావేశంలో మహ జన్ సంపర్క్ కార్యక్రమంలో భాగంగా మోదీ తొమ్మిదేళ్ళ పాలన పై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు కేంద్రం ప్రభుత్వ లబ్ధి దారులను నేరుగా కలిసి కేంద్ర ప్రభుత్వం ద్వారా వారికి చేకోరిన లబ్ధిని వివరిస్తూ రాష్త్ర ప్రభుత్వ మాట ఇచ్చి తప్పిన ప్రజలకు చేస్తున్న అన్యాయాలపై పోరాటం రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలు లాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్ళే విధంగా మోర్చ ల కమిటీలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జి మార్తా సత్తయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు కోల కృష్ణ స్వామి, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు భర్కం వెంకట లక్ష్మీ, చందుర్తి మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేశ్, అర్బన్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర రావు, మోర్చాలా అధ్యక్షులు ,కార్యకర్తలు, నాయకులు పాల్గొనడం జరిగింది.

## జగిత్యాల టౌన్ సిఐగా నటేష్



జగిత్యాల (జూన్ 14,23)వాయిస్ టుడే:మల్టీ జోన్ పరిధిలో పనిచేస్తున్న పలువురు సర్కిల్ ఇన్ స్పెక్టర్లను బదిలీ చేస్తూ ఐజి చంద్రశేఖర్ రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. అందులో భాగంగా జగిత్యాల టౌన్ సిఐ గా పని చేస్తున్న రామ్ చందర్ రావు కరీంనగర్ టూ టౌన్ కు బదిలీ అయ్యారు.కరీంనగర్ వన్ టౌన్ సిఐ గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ నటేష్ ను జగిత్యాల టౌన్ కు బదిలీ చేస్తూ ఐజి ఉత్తర్వులు జారీచేశారు.

**నటేష్ కు జగిత్యాల జిల్లాపై పట్టుంది..**

గతంలో మెట్పల్లి సిఐ గా పనిచేసిన అనుభవం నటేష్ కు ఉంది.నటేష్ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిపై కఠినంగా వ్యవహారిస్తారనే పేరుంది.రెండు రోజుల్లోపు ఆయన విధుల్లో చేరనున్నారు.జగిత్యాల టౌన్ సిఐగా నటేష్ నియామకం పట్ల పోలీసులు,ప్రజా సంఘాలు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అవార్డు అందుకున్న డాక్టర్ చక్రధర్ గౌడ్



మక్తల్ జూన్ 14 (వాయిస్ టుడే): దశాబ్ద ఉత్సవంలో భాగంగా మక్తల్ వెంకటేశ గార్డెన్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అవార్డు అందుకున్న డాక్టర్ చక్రధర్ గౌడ్. ఈ కార్యక్రమంలో. ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి. డాక్టర్ శ్రీకాంత్. జూనియర్ అసిస్టెంట్ పాలమూరు యాదగిరి. మునవర్ అలీ. శ్రీధర్. సుధాకర్. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## కిష్టాపూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పట్లోరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం

మెదక్ తూప్రాన్ వాయిస్ టుడే న్యూస్: అక్షరాభ్యాసం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల భాగంగా బడి బాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు తూప్రాన్ మండల యుపిఎస్ కిష్టాపూర్ పాఠశాలలో పాఠశాలలో నూతనంగా వచ్చిన 12 మంది విద్యార్థుల తో ప్రధానోపాధ్యాయులు పట్లోరి లక్ష్మణ్ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం సర్కార్ బడిలో ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత మధ్యాహ్న భోజనం ఉచితంగా పాఠ్యపుస్తకాలు దుస్తులు కూర్చోవడానికి ఫర్నిచర్ చక్కని విద్యను బోధించే టీచర్లు తదితర సౌకర్యాల గురించి పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు అనురాధ, విజయ, తల్లితండ్రులు, విద్యార్థులు, అంగన్వాడీ టీచర్ మంజుల గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను సన్మానించిన బీజేపీ రాష్ట్ర నాయకుడు చంద్రుపట్ల సునీల్

పెద్దపల్లి జిల్లా: (వాయిస్ టుడే న్యూస్): మంథని పట్టణంలో MRPS డివిజన్ కార్యకర్తల సమావేశంనికి విచ్చేసిన MRPS వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగను BJP రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మార్కెట్ లో గల రామ్ రెడ్డి కాంప్లెక్స్ లో మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు అనంతరం ఇరువురు నేతలు SC రిజర్వేషన్ వర్గీకరణ పై మరియు పార్లమెంట్లో SC రిజర్వేషన్లపై చట్టబద్ధత అనే అంశాలపై బిజెపి పార్టీ వైఖరి మరియు రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీల తీరు తెన్నులపై అంశాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు కోరబోయిన మల్లిక్ బూడిద తిరుపతి, పబ్బ తిరుపతి,యువ నాయకులు చిట్టావేని హరీష్, బండ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల నియోజక వర్గంలో 17 కోట్ల రూపాయలు 4700 మందికి వైద్య ఖర్చులకు అందజేశాము

## జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల జిల్లా ప్రతినిధి (జూన్ 14,23)వాయిస్ టుడే :తెలంగాణ ప్రభుత్వ తొమ్మిది ఏళ్ళ కాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేద వర్గాల కోసం చేపట్టడం జరిగిందని జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం రోజున స్థానిక విరూపాక్షి ఫంక్షన్ హాల్ లో వైద్యారోగ్య దినోత్సవ కార్యక్రమానికి హాజరై జెడ్పీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తొమ్మిదేళ్ళ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు వివరించేందుకు దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రజలకు చెప్పుకోవలసిన అవసరం ఉందని అన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడి సూక్తి మేర ముఖ్యమంత్రి పేద ప్రజల కోసం దేశంలో ఏ రాష్ట్రంలో లేనటువంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నారని అన్నారు. ప్రణాళిక బద్ధంగా, ఆలోచనా సరళితో నిర్వహించడం జరుగుతున్నాయని తెలిపారు. 24 వేల కోట్ల బడ్జెట్ ను ప్రవేశ పెట్టారని, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలు కల్పించడం జరుగుతున్నాయన్నారు. వైద్యరంగంలో పెను మార్పులు తీసుకురావడం, హైదరాబాద్ చుట్టూ వైద్య ఆసుపత్రిలు ఏర్పాటు చేయడం జరుగుతున్నాయని తెలిపారు. ఆరోగ్య సూచికలో దేశంలోనే రెండవ స్థానంలో రాష్ట్రాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మాతా శిశు మరణాలు తగ్గించామని, టీ - హబ్ నెలకొల్పి 114 రకాల పరీక్షలు చేసుకోవచ్చని అన్నారు. జగిత్యాల నియోజక వర్గంలో 17 కోట్ల రూపాయలు 4700 మందికి వైద్య ఖర్చులకు అందజేశామని తెలిపారు.జిల్లా కేంద్రంలో ఆధునిక వైద్య పరికరాలను సమకూర్చామని, చిన్న పిల్లల, గుండె, నరాల, కిడ్నీ, మానసిక, వంటి నిష్ణాతులైన వైద్యులను నియమించామని తెలిపారు. ప్రభుత్వం బీర్పూర్ మండలానికి పీహెచ్ సి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. 117 మంది డాక్టర్లు, 200 మందికి పైన నర్సింగ్ స్టాఫ్ పనిచేస్తున్నారని ఆయన వివరించారు. జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, సర్కారు దవాఖానాలపై ప్రజలకు నమ్మకం కుదిరిందని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించి దని అన్నారు. కరోనా సమయంలో వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించారని, కరోనా కు కట్టడి వేయడం జరిగిందని అన్నారు. జిల్లాను మెడికల్ హబ్ గా తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత ప్రసవాలు, కే సి ఆర్ కిట్ ల పంపిణీ, నగదు చెల్లింపుల వలన అన్ని వర్గాల ప్రజలు ఆసుపత్రులకు రావడం జరుగుతున్నాయని ఆమె వివరించారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైద్యారోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, ప్రజలు, ప్రజా ప్రతినిధుల సహకారంతోనే కార్యక్రమాలు విజయవంతం అవుతాయని అన్నారు. 151 పల్లె దవాఖానాలు, 7బస్తీ దవాఖానాలు మంజూరయ్యాయని, భవన నిర్మాణాలు కూడా చేపట్టడం జరుగుతున్నాయని తెలిపారు. అధునాతన వైద్య పరికరాలను ఆసుపత్రుల్లో అందుబాటులోకి తీసుకురావడం, 42 స్పెషలిస్ట్ లను నియమించడం జరిగిందన్నారు. ఆరోగ్య మహిళా, ఆరోగ్య లక్ష్మి, కెసిఆర్ కిట్, కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ వంటివి అర్హులైన వారికి అందిస్తున్నామని తెలిపారు. ప్రసవ, శిశు మరణాలు తగ్గాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు సంఖ్య 30 నుండి 61 శాతం వరకు పెంచడం జరిగిందన్నారు. ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా వైద్య రంగంలో సమూల మార్పులు రావడం జరిగిందన్నారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరి సహకారంతో విజయవంతం చేయడం జరుగుతున్నదని తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు. టి హబ్ లో 114 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని, ప్రజలు సద్వినియోగం చేసుకొవాలని అన్నారు. జిల్లా కేంద్రంలో డయాల్సిస్, టీబీ, క్యాన్సర్, ఆలనా వంటి కేంద్రాలను కూడా అవసరమైన సమయంలో వినియోగించుకోవాలని అన్నారు. అంతకుముందు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఆశ, ఏ ఎన్ ఎం, మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్, తదితరులను మేమొంటో, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధ పడి, వైద్య సేవలు పొంది వ్యాధి నాయమైన లబ్దిదారులు మనోభావాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ చంద్ర శేఖర్ గౌడ్, ఆర్డీఓ మాధురి, డి యమ్ యచ్ ఓ శ్రీధర్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ యంత్రాంగం అన్ని హంగులతో సన్నద్ధం కావాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



భువనగిరి,జూన్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి) :- త్వరలో రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత కార్యక్రమాలను పూర్తిచేసే అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు.బుధవారం నాడు ఆయన డిజిపి అంజని కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీసు అధికారులతో అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధత అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ...18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా పకడ్బందీగా రెండో విడత ఓటరూ జాబితా రూపకల్పన కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులపై నివేదిక తయారు చేయాలని సూచించారు. ఓటరు జాబితా రూపకల్పనలో సర్వీస్ ఓటర్లు, తొలగించిన ఓటర్ల క్షేత్రస్థాయి ధ్రువీకరణ, నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జిల్లాలో ఓటర్లకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన, గత సాధారణ ఎన్నికల సమయంలో శాంతిభద్రత సమస్యలు వచ్చిన పోలింగ్ కేంద్రాలను, రాత్రి వరకు పోలింగ్ జరిగిన కేంద్రాలు గుర్తించాలని సూచించారు. ఓటరు జాబితా రూపకల్పన యాప్ పై అవగాహన కల్పించాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు జిల్లా స్థాయిలో అసెంబ్లీ నియోజకవర్గాలు , పోలింగ్ కేంద్రాలు రూట్ మ్యాప్లతో కూడిన.డిజిటల్ మ్యాపింగ్ సిద్ధం చేయాలని అన్నారు. ఈవీఎం, వివి ప్యాట్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన మానవ వనరులను గుర్తించి వారికి తగిన శిక్షణ కార్యక్రమాలను ప్లాన్ చేసుకోవాలని సూచించారు. గత ఎన్నికల నుంచి ఇప్పటివరకు నూతనంగా నమోదు చేసిన ఓటర్ల వివరాలు, ఓటరు జాబితాలో వచ్చిన మార్పులు, తొలగించిన ఓటర్లను క్షేత్రస్థాయిలో జరిపిన ధ్రువీకరణ ప్రక్రియపై నివేదిక తయారు చేసి సమర్పించాలని, దివ్యాంగులు,సెక్స్ వర్కర్స్, ట్రాన్స్ జెండర్లకు ఓటు హక్కు కల్పన కోసం చేసిన ప్రత్యేక కార్యక్రమాలను వివరించాలని, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్ ఉండాలని, కౌంటింగ్ కేంద్రాలను గుర్తించాలని, ఎన్నికల ఖర్చులను పర్యవేక్షించేలా యంత్రాంగాన్ని తయారు చేసుకోవాలని,వారికి అవసరమైన శిక్షణ అందించాలని ఆయన తెలిపారు. పోలీసు డైరెక్టర్ జనరల్ అంజనీ కుమార్ మాట్లాడుతూ... రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో పకడ్బందీ బందోబస్తు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని, పక్కా ప్రణాళికతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి, జిల్లా అడిషనల్ కలెక్టరేట్ డి.శ్రీనివాస్ రెడ్డి, ఏసిపి నర్సిరెడ్డి, ఇన్చార్జి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ సురేష్ పాల్గొన్నారు.

# తొమ్మిదేళ్లలోనే దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం హాస్యాస్పద్ధం

## జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి



జగిత్యాల జిల్లా ప్రతినిధి (జూన్ 14,23)వాయిస్ టుడే: కేవలం పెన్షన్లు ఇచ్చి మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గొప్పలు చెప్పుకోవడానికేనా దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్నారని మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవెందర్ రెడ్డి ఆరోపించారు. మహిళల హక్కులను కాలరాయడంతో పాటు రైతులను గోస పెట్టుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి మహిళల గురించి మాట్లాడే హక్కు లేదని మండిపడ్డారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజ్యాంగంలో అంబేద్కర్ మహిళలకు కల్పించిన హక్కులను తెలంగాణ ప్రభుత్వం కాల రాస్తోందని,బీసీ మహిళకు కేటాయించిన జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ పదవిలో పురుషుని కూర్చోబెట్టి,బీసీ మహిళల స్థానంలో ఓసీ లు రాజ్యం ఏలుతున్నారని,మహిళలకు కేటాయించిన సీట్లలో కుడా మహిళలను ముందుకు రానివ్వడం లేదని ఇందుకేనా ఉత్సవాలని ఆరోపించారు.రాష్ట్ర ప్రథమ పౌరురాలైన గవర్నర్ ను తిట్టిన వారికి ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టారని చెబుతూ ఇదేనా మీరు మహిళలకు ఇచ్చే గౌరవం అని ప్రభుత్వ తీరును నిలదీశారు.నూతన సచివాలయంలోకి మీడియాను కూడా అనుమతించక పోవడాన్ని తప్పుబడుతూ సచివాలయం బిఆర్ఎస్ పార్టీ భవనం కాదని ఆది ప్రజల సొమ్ముతో కట్టిన ప్రజా భవనమని పేర్కొన్నారు.మహిళలకు ఇవ్వాల్సిన పావలా వడ్డీ నాలుగేళ్లుగా ఎందుకు ఇవ్వలేదని, తొమ్మిదేళ్ళ కాలంలో ఏనాడైనా మహిళల సంరక్షణ కోసం సమావేశం ఏర్పాటు చేశారా అని విజయలక్ష్మి ప్రశ్నించారు.అధికారికంగా నిర్వహిస్తున్న దశాబ్ద ఉత్సవాల్లో కాంగ్రెస్ పై విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నిస్తూ మీ పార్టీ అఫీస్ లో మాట్లాడండని హితవుపలికారు.

పది కోట్ల విలువైన భూములు కేవలం రు.4.80 లక్షలకే బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు కేటాయించడం సరైందికదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 8 కోట్ల జనాభాకు రు.10కోట్ల మద్యం అమ్మకాలు ఉంటే నేడు 4 కోట్ల మందికి రు.40 వేల కోట్ల ఆదాయం పెరిగిందని దుయ్యాబట్టారు. తెలంగాణ ఏర్పడిన నాడు 12 లక్షల మంది వితంతువులు ఉంటే నేడు 15లక్షల మంది వితంతువులు ఉన్నారని,రాష్ట్ర ఆదాయం కోసం తాగుబోతులను చేస్తున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం రైతులను అరిగోస పెడుతుందని విమర్శించారు.గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా వెలిసి రెక్కడితే డొక్కాడని నిరుపేద కుటుంబాల్లో చిచ్చు పెట్టి మహిళల పుస్తెలు తెంచుతు లిక్కర్ విక్రయాల్లో తెలంగాణ ప్రభుత్వం ముందు%శీ%దనీ, ఇదేనా ఆడపడుచులకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే గౌరవమని మండిపడ్డారు.మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, ఉద్యోగులకు సకాలంలో వేతనాలు ఇవ్వలేని దుస్థితికి రాష్ట్రాన్ని దిగజర్చారని ఆమే దుయ్యబట్టారు. ఢిల్లీలో రేజ్లర్లు ధర్నా చేస్తున్నా బీఅర్ఎస్ నాయకులు ఒక్క మాటా మాట్లాడడంలేదనీ, బీజేపీ, బీఆర్ఎస్ దొస్తికి ఇదే నిదర్శనమని అన్నారు. పదేళ్లలో నిర్వహించాల్సిన దశాబ్ది ఉత్సవాలను తొమ్మిదేళ్లలో నిర్వహిచడమేమిటని విజయలక్ష్మి హాస్యాస్పదమన్నారు. వచ్చే ఏడాది వరకు అధికారంలో ఉంటామో లేమో అనే భయంతో దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు.దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు కేవలం ప్రకటనలకే ప్రభుత్వం రు.150 కోట్లు ఖర్చు చేస్తూ కానీ ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో మాత్రం డబ్బులు వేయక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇందుకేనా సంబరాలు అని ఎద్దేవా చేశారు. మిగులు రాష్ట్రాన్ని అప్పుల కుప్ప రాష్ట్రంగా మార్చారనీ విజయలక్ష్మీ ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ములస్తపు లలిత, సహారా అజార్, అల్లాల సరిత, చిట్ల లత , బింగి సుమరవి, సంజన కౌన్సిలర్లు కల్లేపల్లి దుర్గయ్య, నక్క జీవన్,కాంగ్రెస్ నాయకులు గాజుల రాజేందర్, బింగి రవి, ఆశింసావన్, ముద్దం రాజీరెడ్డి, పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి కేసిఆర్‌ను తరతరాలు గుర్తుపెట్టుకుంటరు

### స్వరాష్ట్రం సాధించి, సస్యశ్యామలం చేసి చరిత్ర సృష్టించారు

### ఆకాశం నుంచి జలాశయాలను చూసి అబ్బురపడ్డ టిటిడి ఛైర్మన్

### కేటీఆర్‌తో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి

రాజన్న సిరిసిల్ల, జూన్ 14 (వాయిస్ టుడే): హైదరాబాద్ నుండి హెలికాప్టర్లో సిరిసిల్ల కు వచ్చేటప్పుడు టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన జలాశయాలు, పలు అభివృద్ధి నిర్మాణాలు అన్ని చూపెట్టుకుంటూ వచ్చారు. ముఖ్యంగా కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, గౌరవెల్లి ప్రాజెక్ట్, అనంతగిరి జలాశయం, మద్య మానేరు జలాశయాలను గగనతల నుంచి టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి కేటిఆర్ చూపించారు.కేసిఆర్ నాయకత్వంలో ఈ ప్రాంతం మొత్తం సస్యశ్యామలమైందనీ చెప్పాను. కేటీఆర్ చెప్పింది అంత విన్న టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఒకటేమాట అన్నారు.తెలంగాణ సాధించినందు వల్ల కేసీఆర్ పేరు ఎలా అయితే చరిత్రలో నిలిచిపోయిందో తెలంగాణను సస్యశ్యామలం చేసినందుకు కేసీఆర్ పేరును తరతరాల పాటు గుర్తు పెట్టుకుంటారని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అన్నారు.ఆ విషయాన్ని కేటిఆర్ సిరిసిల్ల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వయంగా వెల్లడించారు.




# మహిళా పరిరక్షణలో అద్భుత ఫలితాలు సాధించిన తెలంగాణ పోలీస్

### ఆపరేషన్ జ్వాల సెల్ఫ్ డిఫెన్స్ పోస్టర్ ఆవిష్కరించిన

### రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కె.తారకరామారావు

రాజన్న సిరిసిల్ల, జూన్ 14 (వాయిస్ టుడే): పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళ ఆత్మ రక్షణ కోసం "ఆపరేషన్ జ్వాల"(సెల్ఫ్ డిఫెన్స్) కార్యక్రమం ఏర్పాటు చేసి మూడు నెలల పాటు బాలికల, మహిళల కళశాలలో, పాఠశాలలోని విద్యార్థినులకు శిక్షణ ఇచ్చి మనోధైర్యాన్ని నింపడం అభినందనీయం.మహిళా పరిరక్షణలో తెలంగాణ పోలీస్ అద్భుత ఫలితాలు సాధించిందని,సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించి మహిళ సాధికారిత సాధించినప్పుడే అభివృద్ధి సాధ్యమని, మహిళలు ఎంతో శక్తివంతులని, అలాంటి మహిళలకు మన సమాజంలో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మహిళల,బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రములో ప్రత్యేకంగా షీ టీమ్ లు ఏర్పాటు చేసి మహిళలకు,బాలబాలికలకు రక్షణగా నిలుస్తూ సేవలందించడం జరుగుతుంది అన్నారు. మహిళ పరిరక్షణలో తెలంగాణ పోలీస్ అద్భుత ఫలితాలు సాధించింది అన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత మహిళల రక్షణ విషయంలోనే కాక మహిళలకు ఉద్యోగ కల్పన విషయంలో కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి, మహిళలకు పోలీసు ఉద్యోగాల్లో 33% రిజర్వేషన్ కల్పించి రాష్ట్రంలో మహిళా పోలీస్ అధికారుల సిబ్బంది యొక్క సంఖ్యను పెంచడం జరిగిందని అన్నారు.

జిల్లాలోని మహిళల రక్షణ నే ధ్యేయంగా మహిళల రక్షణకు జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వివిధ కార్యక్రమాలతో జిల్లా పోలీస్ యంత్రాంగం ముందుకు సాగుతుంది అని అందులో భాగంగా అభయ అప్","ఆపరేషన్ జ్వాల,షీ టీమ్ పేర్లతో వివిధ కార్యక్రమలు చేపడుతూ జిల్లాలోని మహిళల కు అత్మస్థైర్యాన్ని నిపుతున్న జిల్లా ఎస్పీ,జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అభినందించిన మంత్రి కేటీఆర్. జెడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, టెక్స్ టైల్, పవర్ లూమ్ కార్పొరేషన్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్, టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, రైతు బంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య,మున్సిపల్ ఛైర్పర్సన్ జింధం కళ, పోలీస్ అధికారులు ఉన్నారు.

# రాష్ట్రంలో వైద్యశాఖ ముఖచిత్రం మారిపోయింది

పెద్దపల్లి జిల్లా: (వాయిస్ టుడే న్యూస్): గోదావరిఖని రాష్ట్ర అవతారం దినోత్సవం వేడుకల్లో ఎమ్మెల్యే కంటి చందర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ.. అందరికి ఆరోగ్యం ఇంటింటా సౌభాగ్యం లక్ష్యంగా ప్రభుత్వం కృషి కేసిఆర్ కిట్ ద్వారా గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ భరోసా కంటి చూపు సమస్యల నివారణకు చేపట్టిన కంటి వెలుగు ద్వారా 3.92 లక్షల మందికి కంటి పరీక్షల నిర్వహణ మహిళా ఆరొగ్యం పై ప్రత్యేక శ్రద్దతో ఆరొగ్య మహిళా కేంద్రాలు డయాలసిస్ పేషెంట్లకు చేరువగా డయాలసిస్ కేంద్రాల ఏర్పాటు రామగుండంలోని వైద్య కళాశాలతో అందుబాటులోకి వచ్చిన సూపర్ స్పెషాలిటీ వైద్యం కరోనా సమయంలో వైద్య సిబ్బంది అందించిన సేవలకు ప్రత్యేక అభినందనలు. 150 సీట్లతో రామగుండంలో వైద్య కళాశాల ఏర్పాటు వైద్యరంగంలో విద్యతో పాటు ప్రజా సంభాషణలో సహనం చాలా కీలకం కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ పథకం ప్రారంభం ఆశా కార్యకర్తలకు చీరలు, ఏఎన్ఎం లకు బీపీ యంత్రాలు పంపిణీ తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవం వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, రామగుండం ఎమ్మెల్యే.



# ఎక్లాస్ ఖాన్‌పేటలో కన్నుల పండుగగా బొడ్రాయి, కోట మైసమ్మ, ముత్యాలమ్మ తల్లి, పోతురాజు దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### ప్రత్యేక పూజలు చేసిన శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ /నడిగూడెం ::జూన్ 14(వాయిస్ టుడే) : బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ పాలన లో ఆలయాలకు పునర్వైభవం వచ్చిందని , రాష్ట్రం లో అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇస్తూ వారి వారి మత ఆచారాలకు అనుగుణంగా ప్రభుత్వమే పండుగలను నిర్వహించిన ఘనత దేశం లో కేసీఆర్ ఆర్ ప్రభుత్వానిది మాత్రమే అని కోదాడ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బొడ్రాయి పండుగ నిర్వచనం అన్నారు. బుధవారం నడిగూడెం మండలం ఏక్లాస్ ఖాన్‌పేటలో కన్నుల పండుగగా సాగుతున్న బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, కోట మైసమ్మ తల్లి, పోతురాజు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.....బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవము అనేది మహాలక్ష్మి అంశ అన్నారు. బొడ్రాయి అనేది గ్రామ దేవతలకు ప్రతినిధి అన్నారు..ఊరి భౌగోళిక పరిమాణం, ఊరి నిర్మాణం పైన ప్రజలాంటిదరికీ అవగాహన కల్పించడం కోసమే ఈ పండుగ చేస్తారని ఆయన అన్నారు.ప్రతీ ఒక్కరు తమ తమ మత ఆచారాల కు అనుగుణంగా దైవ చింతనను కలిగి ఉండాలని తద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే అన్నారు. అందులో భాగంగానే ఆడపడుచులను సైతం పిలుస్తారని... ఊరిలోని వారంతా కలిసి ఐక్యమత్యంగా ఉండాలని ఊరి బాగు కోసం ప్రతి ఒక్కరు ఆలోచించాలనేది దీని వెనక ఉన్న ప్రధాన ఆంతర్యం అని ఎమ్మెల్యే అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని ఆలయాల పున:ప్రతిష్ట ఎంతో వైభవంగా కొనసాగుతున్నదన్నారు. తెలంగాణ రాష్టం ఏర్పడ్డాక అన్ని మతాల కు , కులాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వమే స్వయంగా అన్ని పండుగలను నిర్వహించడం దేశం లో మరెక్కడా లేదన్నారు. ఇదంతా తెలంగాణ ప్రజల పై ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఉన్న ప్రేమ అని కొనియాడారు. గ్రామాల్లో సంస్కృతి, సంప్రదాయాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు.ఎప్పుడూ ఆధ్యాత్మిక కాంతితో వెలుగొందే గ్రామాలు అబివృద్ధి చెందాలనీ . దేవతా మూర్తుల అశీస్సులు గ్రామం లోని ప్రతీ ఒక్కరి పై వుండాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం యాదాద్రి నరసింహస్వామి ప్రధాన అర్చకులు నరసింహ చార్యులు చే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు దేవబత్తిని సురేష్ ప్రసాద్,సర్పంచ్ మానస నరసింహారావు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వెంకట నరసయ్య, మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, సొసైటీ చైర్మన్లు రాజేష్, రమేష్, సర్పంచులు వీరస్వామి, వెంకట్ రెడ్డి, భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దక్కేంతవరకు అఖిలపక్షాలను కలుపుకొని పోరాటం కొనసాగిస్తాం

### మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి




కోదాడ/మోతే: : జూన్ 14 (వాయిస్ టుడే) అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దక్కేంతవరకు అఖిలపక్ష పార్టీలను కలుపుకొని పోరాటాలు ఉధృతం చేస్తామని కోదాడ మాజీ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి అన్నారు. బుధవారం అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మోతే మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాకు ఆమె సంఘీభావం ప్రకటించి మాట్లాడుతూ మోతే మండలంలో రావి పహాడ్, అప్పన్నగూడెం ,విభలాపురం, నాగయ్య గూడెం గ్రామాలలో నిర్మించిన150 ఇండ్లను అర్హులకు ఇవ్వకుండా అర్హత లేని వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ నాలుగు గ్రామాలలో దళితులు, బడుగు ,బలహీన వర్గాలు, వికలాంగులు ,ఒంటరి మహిళలు ఉన్నారని వారికి కాకుండా వ్యవసాయ భూములు, ఇండ్ల స్థలాలు ,ఇండ్లు ఉన్నవారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎందుకు ఇచ్చా రో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పన్నగూడెం గ్రామంలో లబ్ధిదారుల లిస్టు ఫైనల్ కాకుండా చాలామంది అక్రమంగా డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆక్రమించుకొని అందులో నివాసం ఉంటున్నారని అధికారులు వారిని వెంటనే ఆ నివాసాల నుండి తొలగించి అక్రమంగా చొరబాటు కు పాల్పడిన వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు సైతం లేని వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎలా ఇచ్చారని అధికారులను ప్రశ్నించారు. గత సంవత్సర కాలంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలపై ప్రజలు వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు సాధించేంతవరకు అఖిలపక్షాలు, ప్రజాసంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని కుదురుతం చేస్తామన్నారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎండలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిటి సోమపంగా సూరయ్యకు సమర్పించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెట్టి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు ,కొలిశెట్టి యాదగిరిరావు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వినోద్ నాయక్ ,ధనియాకుల శ్రీకాంత్ వర్మ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, మండల నాయకులు ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, కోట సుధాకర్ రెడ్డి, కోట మధుసూదన్ రెడ్డి ,సిపిఎం మండల కార్యదర్శి మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సోమ గాని జానకి రాములు ,బందారు ప్రభాకర్ రెడ్డి ,బోళ్ల వెంకటరెడ్డి, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు వెలుగు మధు చేగువేరా ,సిపిఎం మండల కమిటీ సభ్యులు నాగం మల్లయ్య ,చర్లపల్లి మల్లయ్య, ములుకూరి మణెమ్మ, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ మండల అధ్యక్షులు బొర్రాజు ఎల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి వీరమల్ల వెంకట్ ,నాయకులు పెరుమాండ్ల ఎల్లయ్య ,చాపల మల్లిక ,విజయ, కంచం లక్ష్మి, కల్లేపల్లి సుగుణమ్మ, అక్కి నపల్లి నాగలక్ష్మి ,గోపి ,రమణ ,మోత్కూరి రేణుక, పొడపంగి నగేష్ ,ఇట్ట మల్ల మాణిక్కమ్మ, ఉప్పమ్మ ఏపూరు అనూష తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అందని ఇల్లు లేదు.. సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తున్నాం

### జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి




భువనగిరి జూన్ 14 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు అందని ఇల్లు లేదని, ముఖ్యమంత్రి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి అందిస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా భువనగిరి నియోజకవర్గం సంబంధించి బుధవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సంక్షేమ దినోత్సవ కార్యక్రమం భువనగిరి పట్టణంలోని ఎకె ఫంక్షన్ హాలులో ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్ కేంద్రాల వైద్య అధికారులకు, ఆరోగ్య కార్యకర్తలకు, జిల్లా ఫుడ్ సేఫ్ట్ ఆఫీసర్ స్వాతి, డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్వినికుమార్లకు ప్రశంసా పత్రాలు, మెమొంటోల పురస్కారం జరిగింది. గర్భిణీ స్త్రీలకు కెసిఆర్ న్యూట్రిషియన్ కిట్స్, అలాగే హెల్త్ అసిస్టెంట్లకు బిపి యంత్రాలు, ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ బట్టలు అందచేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ, ఈనెల 2 నుండి తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు 21 రోజులు జరుపుకుంటున్నామని, ప్రతిరోజూ వివిధ శాఖల ద్వారా నిర్వహించబడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలును ప్రజలకు వివరిస్తున్నామని, తెలంగాణ రాకముందు తెలంగాణ వచ్చిన తరువాత ఏర్పడిన మార్పులను తెలుపుతున్నామని, ఈ రోజు ఆరోగ్య పండుగ జరుపుకుంటున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టి దేశంలో ఎక్కడా లేని విధంగా వైద్య రంగంలో విశేష అభివృద్ధిని సాధిస్తున్నారని, జిల్లా కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేసుకున్నామని, త్వరలో టి హబ్ ఏర్పాటు చేసుకుంటామని, చౌటుప్పల్, ఆలేరులో వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసుకుంటున్నామని, జిల్లాలో 80 ఆరోగ్య సబ్ సెంటర్ల భవనాలను 20 లక్షలతో అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి గర్భిణీ స్త్రీలకు పోషకాహారం అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ డెలివరీలు పెరగాలని ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, అమ్మఒడి, కెసిఆర్ కిట్స్ అందిస్తున్నారని, రాష్ట్రంలో కంటి చూపు సమస్యతో ఎవరూ బాధపడకూడదని కంటి వెలుగు పథకం రెండు విడుతలుగా నిర్వహించి కంటి పరీక్షలు, అద్దాలు అందించారని, ప్రతి మంగళవారం బీబీనగర్, గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేకంగా మహిళల వైద్యం కోసం ఆరోగ్య మహిళా కేంద్రాలలో సేవలు అందించడం జరుగుతున్నదని, త్వరలోనే జిల్లాలోని మిగిలిన ఆరోగ్య కేంద్రాలలో ప్రారంభించడం జరుగుతుందని, వ్యాధిగ్రస్తులకు వ్యత్యేకంగా పెన్షన్స్ అందించడం జరుగుతున్నదని తెలిపారు. వైద్య సిబ్బంది కరోనా కష్టకాలంలో ఇంటింటికి వెళ్లి పరీక్షలు నిర్వహించి మందులు అందించారని, జిల్లాలో వంద శాతం వాక్సిన్ అందించారని, వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని, వారి త్యాగాన్ని గుర్తించి ముఖ్యమంత్రి ఆరోగ్య కార్యకర్తలకు రూ.2500/- నుండి 9700/- రూ.లు వేతనం పెంచారని, రాష్ట్రంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకం అందని ఇల్లు లేదని, దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగిస్తున్నారని అన్నారు.జిల్లా కలక్టరు పమేలా సత్పథి మాట్లాడుతూ, జిల్లాలో ఉత్తమ వైద్యసేవలు అందించినందుకు గాను 21 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు గాను 12 ఆరోగ్య కేంద్రాలకు ప్రశంసా పత్రాలు అందుకున్నామని, గత రెండు సంవత్సరాలలో 5 కాయకల్ప అవార్డులు వచ్చాయని తెలిపారు. జిల్లాలో వైద్య సేవల కోసం 99 ఎం ఐ హెచ్ ఎఫ్ సిబ్బంది, 27 మంది మెడికల్ ఆఫీసర్స్, 33 మంది సిబ్బంది, 35 మంది ఆయుష్ సిబ్బందిని నియమించడం జరిగిందని, 80 ప్రైయిమరీ హెల్త్ సబ్ సెంటర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, టి డయాగ్నస్టిక్ సెంటర్ను ఏర్పాటు చేసినట్లు, వీటిలో 134 పరీక్షలు, రోజు వారిగా 400 శాంపిల్స్ చేయడం జరుగుతుందని, పరీక్షలకు బయటకు వెళ్లే అవసరం లేదని, అన్ని పరీక్షలు డయాగ్నస్టిక్ సెంటర్లోనే చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టరుగా పమేలా సత్పథి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి నరాల నిర్మల, జడ్పిటిసి బీరు మల్లయ్య, వీరవెల్లి ఎంపిటిసిలలిత, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి.హెచ్.కృష్ణారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లిఖార్జునరావు, జిల్లా అధికారులు, హెచ్చి, సిహెచ్చి కేంద్రాల వైద్య సిబ్బంది,ఆయుష్ డాక్టర్లు, ప్యారా మెడికల్, ఆశా, ఎఎన్ఎం సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.



# అంగన్వాడీ బడికి ఆకట్టుకునే పిల్లల కుర్చీలు..!

**ఉచితంగా అందజేసిన అడ్వకేట్ గజ్జెల్లి వెంకటేశ్వర్లు**

**ఆటవస్తువులు, పండ్లు, మిఠాయి పంపిణీ**

**పిల్లల మధ్య వినూత్నంగా బర్త్ డే వేడుకలు**

**వకిల్‌ను అభినందించిన పలువురు ప్రతినిధులు**

గోదావరిఖని: గోదావరిఖని కళ్యాణ్ నగర్‌కు చెందిన అడ్వకేట్, బుధవారం తన పుట్టిన రోజు వేడుకలను అందరిని ఆలోచింపజేసేలా వినూత్నంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. న్యాయవాది, జన అధికార సమితి అధ్యక్షుడు, బీసీ అడ్వకేట్స్ ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గజ్జెల్లి వేంకటేశ్వర్లు తన పుట్టిన రోజున సేవ సంకల్పానికి పూనుకున్నారు. ఆర్ ఎఫ్ సి ఎల్ సమీపంలోని చైతన్యపురి కాలనీలోని అంగన్వాడీ బడిలో నిరుపేద కుటుంబాల చిన్నారుల కోసం, జ్యోతిగాంధీ ఫౌండేషన్ నిర్వహణలో అంగన్వాడీ బడికి ఆకట్టునే పిల్లల కుర్చీలు, ఆట వస్తువులను అందించారు. పిల్లల మధ్య బర్త్ డే కేక్ ను కట్ చేసి, పండ్లు, మిఠాయిలను పంపిణీ చేశారు. బడి అవరణలో మెక్కులను నాటారు. వేంకటేశ్వర్లు చేపడుతున్న సేవ నిరతిని పలువురు కొనియాడారు. మానవ సేవయే మాధవ సేవని, బాధల్లో ఉన్న వారికి చేయూత నివ్వటం మానవ ధర్మమని పలువురు అన్నారు. ఫౌండేషన్ కార్యనిర్వహకుడు దయానంద్ గాంధీ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు సంస్థల ప్రతినిధులు వేల్పుల మురళీధర్ యాదవ్, కే.ఎస్.వాసు, కనకయ్య, శంకర్, పద్మావతి, శ్రీదేవి, స్వర్ణలత, శారద, తిరుమల, మినహజ్, బాగ్యలక్ష్మి, శైలజ, మహేష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి..!

పెద్దపెల్లి జిల్లా: (వాయిస్ టుడే న్యూస్): ఈరోజు ఉదయం అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో బైక్ పై మంచిర్యాల నుండి తిరిగి వస్తుండగా సిమెంట్ ఫోలుకు వేగంగా ఢీకొని ఇద్దరికీ తీవ్రంగా గాయలు పల్లెపు శేషాద్రి 16సబీ తన మిత్రుడు దున్నపోతుల సాయి కిరణ్తో కలిసి మంచిర్యాల వెళ్లి తిరిగి గోదావరిఖని కి తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో బస్టాండ్ బయట గేటు వద్ద గల సిమెంటు దిమ్మెలకు అతివేగంగా వచ్చి ఢీకొనగా మృతుడు పల్లెపు శేషాద్రి మరియు సాయికిరణ్క్ స్ కు తలకు గాయాలు కాగా ఆసుపత్రికి తరలించగా శేషాద్రి మరణించినాడు మరియు ప్రస్తుతం సాయికిరణ్ హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుచున్నాడు అని మృతుడు పల్లపు శేషాద్రి యొక్క తల్లి పల్లపు లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు దర్యాప్తు చేస్తున్న SI R. స్వామి.



# వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు.

మునగాల జూన్ 14(వాయిస్ టుడే): మునగాల మండల పరిధిలోని ముకుందా పురం గ్రామంలో ఇందిరా వృద్ధాశ్రమంలో మునగాలకు చెందిన సంగిశెట్టి నారాయణ కుమార్తె పుట్టినరోజు వేడుకలను వృద్ధాశ్రమంలో నిర్వహించారు . అనంతరం సంగిశెట్టి నారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పుట్టినరోజు మరియు పెళ్లిరోజు వేడుకలను వృద్ధాశ్రమంలో మరియు అనాధాశ్రమంలో జరుపుకొని పేదవాడు కడుపునింపాలని కోరారు. ఈ కార్యక్రమానికి మా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# శిక్షణ తరగతుల్లో జిల్లా ప్రతినిధులు

సూర్యాపేట:: జూన్ 14(వాయిస్ టుడే ) తెలంగాణ రైతు సంఘం రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో పాల్గొన్న సూర్యాపేట జిల్లా ప్రతినిధులు, ఆరేపల్లిశేఖర్ రావు , దేవరంవెంకటరెడ్డి, సత్యనారాయణ, సోమయ్య, వీరయ్య, స్టాలిన్ రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయానికి తాళం.. నిరసన!

కోదాడ /మోతే ::జూన్ 14(వాయిస్ టుడే): అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా మోతే తాసిల్దార్ కార్యాలయం ముట్టడి తాళం వేసి నిరసన వ్యక్తం చేస్తున్న పేదలు.



వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం 15 జూన్ 2023



## శివుని ఆశీస్సులు అందరికీ ఉండాలి

### శివాలయం శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్నగర్ జూన్ 14 (వాయిస్ టుడే): తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల కు దేవాలయాలు నిదర్శనం అని హుజూర్నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం హుజూర్నగర్ మండలం లోని కరక్కాయల గూడెం గ్రామంలో నూతన శివాలయ శంకుస్థాపన మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత దేవాలయాలకు పూర్వ వైభవం వచ్చిందని బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే ప్రాంతాలు, వర్గాల వారీగా జరిగే జాతర లకు ప్రభుత్వ ప్రాధాన్యత లభించింది అన్నారు. మతాలకు అతీతంగా ప్రభుత్వమే కార్యక్రమాలు నిర్వహించడం అనేది తెలంగాణ లో మినహా మరెక్కడా లేదన్నారు.దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు.ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని శివయ్య తండ్రిని వేడుకున్నారు.దేవాలయాల అభివృద్ధి ప్రభుత్వం కృషి చేస్తుంది తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ని సర్పంచ్ కుటుంబ సభ్యులు శాలువాగప్పి ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ,మార్కెట్ కమిటీ చైర్మన్,స్థానిక సర్పంచ్ వార్డు నెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, అభిమానులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతల చేతులకు సంకెళ్ళ వేసిన కేసీఆర్ను రైతులే ఓడిస్తారు: కొల్లు



కోదాడ, జూన్14 (వాయిస్ టుడే): భూములను కోల్పోతున్నామనే ఆవేదనతో శాంతియుతంగా నిరసన తెలిపినందుకే రైతులపై అక్రమ కేసులు పెట్టి, చేతులకు బేడీలు వేసిన కేసీఆర్ ప్రభుత్వ నిరంకుశ విధానాలను ప్రజాస్వామ్య వాదులందరూ, రైతులు రైతు సంఘాల నాయకులు ఖండించాలని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రీజనల్ రింగ్ రోడ్ కోసం ప్రభుత్వ భూములను తీసుకోకుండా భూసేకరణ పేరుతో కేసీఆర్ ప్రభుత్వం రైతుల భూములను లాక్కోవడం అన్యాయం అని చెప్పారు. పైగా రైతులు న్యాయం కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తే సంకెళ్లు వేస్తారా? రైతులు ఏం నేరం చేశారు? డ్రగ్స్ కేసులో దొరికారా? లిక్కర్ స్కామ్ లో ఉన్నారా? ప్రభుత్వం అన్నదాతలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని విమర్శించారు. తమ భూములను లాక్కుంటుంటే నిరసన వ్యక్తం చేసిన రైతులకు నేరస్తులు, హంతకులకు మళ్లే బేడీలు వేసి అవమానించిన పోలీస్ అధికారులను తక్షణమే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.



## తప్పిన పెను ప్రమాదం...
## షార్ట్ సర్క్యూట్ తో సిలిండర్ బ్లాస్ట్

మెదక్, మనోహరబాద్ (వాయిస్ టుడే) : ప్రమాద వశాత్తూ షార్ట్ సర్క్యూట్ తో సిలిండర్ పేలి ఇల్లు దగ్నం ఆయన ఘటన మెదక్ జిల్లా మనోహరబాద్ మండల పరిధిలోని కొండాపూర్ లో చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జల్లి పోచయ్య ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో సిలిండర్ పేలి పూర్తిగా దగ్నమ్ అయ్యింది సమయానికి ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.కాగా జల్లి పోచయ్య అతని భార్య బుధవారం ఉదయం విధుల నిమిత్తం ఇంటికి తాళం వేసి బయటకు వెళ్ళారు వారి ఇద్దరు పిల్లలు స్కూల్ కి వెళ్ళారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రమాదం జరగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నానురు అయితే ఈ ఘటనలో ఇల్లు పూర్తిగా ధ్వంసం అయ్యింది అక్కడికి చేరుకున్న గ్రామస్థులు మంటలు ఆర్పడానికి ప్రయత్నం చేస్తున్నారు..

## రక్తదాన శిబిరం ప్రారంభించిన జిఎం శ్రీనివాస్!



పెద్దపెల్లి జిల్లా: (వాయిస్ టుడే న్యూస్): గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పటల్ నందు ప్రపంచ రక్తదాన శిబిర ప్రారంభించిన ఆర్జీ-1 జియం చింతల శ్రీనివాసు. రక్తదానంలో పాల్గోన్నవారికి పండ్లు మరియు సర్టిఫికెట్స్ అంద జెలిపారు. ఈ సందర్భముగా జియం మాట్లడుతూ రక్త దాన ఆవశ్యకతను తెలియజేస్తూ 45 కిలోలు ఉన్న స్త్రీ పురుషులు 18 సంవత్సరములు నిండి 60 సంవత్సరముల లోపు ఎవరైనను రక్తదానం చేయవచ్చని, అన్నింటిలో కెల్ల విలువైనది రక్తదానం అని ఇట్టి రక్తదానం సంవత్సరములో 4 సార్లు ఇవ్వవచ్చని తిరిగి 3 నెలలలో కొత్త రక్తం వస్తుంది యాక్సిడెంట్స్ జరిగి రక్తం కోల్పోయినపుడు రక్తం అవసరమవుతుందని తెలిపారు.ఈ రక్తదాన శిబిరంలో యువిటిసి నందు బదిలి వర్కర్స్ గా వృత్తి శిక్షణ పొందుతున్న 18 మంది మరియు ఏరియా హాస్పటల్ డాక్టర్స్ నామ సుమన్ మెడికల్ ఆఫీసర్ మరియు పాథల జిస్టూ డాక్టర్ విష్ణుమూర్తి కూడా రక్తదానం చెపారు. ఈ కార్యక్రమములో టిబిజికెయస్ ఆర్జీ- 1 ఉపాధ్యాక్షుడు గంద్రా దామోదర్ రావు. డి వైసియంవోలు కిరణ్ రాజ్ కుమార్, అంబిక, డాక్టర్ విష్ణుమూర్తి, ఏరియా హాస్పటల్ పిట్ సెక్రటరీ రత్నమాల టిబిజి కెయస్ కేంద్ర కమిటి సభ్యుడు యదవ రెడ్డి, సం క్షేమాధి కారి ఫిరోజ్ ఖాన్, అద్ది కారులు అంజనేయప్రసాద్, వీరారెడ్డి, యంవిట్స డివైయస్ఇ వేణుగోపాల్, ఆ ఫిస్ సూపరింటెంట్ శ్రీనివాస్ అధిక సంఖ్యలో మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# దేశానికి రోల్ మోడల్గా మారిన ఆరోగ్య తెలంగాణ మోడల్

### గర్భిణీలకిచ్చే న్యూట్రిషన్ కిట్లు-ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి తొలి అడుగులు



హుజూర్నగర్ జూన్ 14 (వాయిస్ టుడే): సీఎం కేసీఆర్ మార్గ నిర్దేశంలో దేశానికి రోల్ మోడల్ గా మారిన ఆరోగ్య తెలంగాణ మోడల్ అని హుజూర్నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు.బుధవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవం హుజూర్నగర్ పట్టణంలోని స్వర్ణ వేదిక ఫంక్షన్ హాల్లో తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హాజరై మాట్లాడుతూ...సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న విప్లవాత్మక పథకాలు, వినూత్న కార్యక్రమాలతో ప్రజావైద్యంపై ప్రజల్లో పెరిగిన నమ్మకం అని ఆయన అన్నారు.స్వరాష్ట్రంలో తొమ్మిదేండ్లలోనే దేశానికి ఆదర్శంగా నిలిచిన వైద్యారోగ్య రంగం గర్భిణీలకిచ్చే న్యూట్రిషన్ కిట్లు ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి తొలి అడుగులు వేయడం జరిగింది అని ఆయన అన్నారు.కేసిఆర్ కిట్ తోపాటు అందే 13 వేలు ప్రతి పుట్టిల్లు ఎప్పటికీ మరువలేని మేలు అని ఆయన అన్నారు.సమైక్య రాష్ట్రంలో ప్రజారోగ్యం అంటే గాలిలో దీపం స్వరాష్ట్రంలో ప్రభుత్వ వైద్యరంగానికి కొత్త రూపం అని ఆయన తెలిపారు.నాడు సర్కార్ దవాఖానా అంటే దైన్యం నేడు ప్రభుత్వ ఆసుపత్రికెళితే ఒక ధైర్యం అని ఆయన అన్నారు.కేసీఅర్ కిట్ల నుంచి న్యూట్రిషన్ కిట్ల వరకు ప్రభుత్వం అందిస్తుంది అని ఆయన అన్నారు.డయాలసిస్ సెంటర్ల నుంచి డయాగ్నొస్టిక్ కేంద్రాల వరకు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది అని అన్నారు.వైద్యారోగ్య రంగంలో తెలంగాణ ప్రస్థానం దేశంలోనే ఒక సరికొత్త అధ్యాయం అని ఒకేసారి ప్రభుత్వరంగంలో నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణానికి శ్రీకారం దేశ చరిత్రలోనే ఒక సరికొత్త విప్లవం అని ఆయన అన్నారు. జిల్లాకో మెడికల్ కాలేజీ సంకల్పం

డాక్టర్ కావాలన్న విద్యార్థుల కలలను సాకారం చేసిన ప్రభుత్వం అని ఆయన తెలిపారు.బడ్జెట్ లో వైద్యరంగానికి పెద్దపీట వేస్తుంది అని ఆయన అన్నారు.కార్పొరేట్ కి ధీటుగా ప్రభుత్వం ఆసుపత్రిలో బంగారుబాట వేస్తుంది అని ఆయన అన్నారు.కరోనా కష్టకాలంలో ప్రజల్ని కంటికి రెప్పలా కాపాడిన తీరు అపూర్వం అని ఆయన అన్నారు.పేదల వద్దకే కార్పోరేట్ స్థాయి వైద్యం అందించడం జరుగుతుంది అని ఆయన అన్నారు.పల్లె,బస్తి దవాఖానలను సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.ప్రభుత్వ దవాఖానలలో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుంది అని ఆయన అన్నారు.వైద్యానికి తెలంగాణ ప్రభుత్వ ఏటా వంద కోట్లు ఖర్చు చేస్తుంది అని ఆయన అన్నారు.రోగం రాకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది అని ఆయన అన్నారు.పేదలకు అత్యున్నత వైద్యం నేడు తెలంగాణలో అరోగ్య శ్రీలో అందిస్తున్న ప్రభుత్వం అని ఆయన అన్నారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖలో ఉత్తమంగా సేవలు అందించిన వారిని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గారు మెమొంటో , శాలువాతో సత్కరించారు.



## ఘనపూర్ గ్రామంలో భక్తి ప్రవచనాలు భక్తి మార్గంలో దుర్గమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టపన

### ముఖ్య అతిథిగా హాజరైన ప్రజాప్రతినిధులు, మున్నూరు కాపు సంఘం నాయకులు, ప్రభుత్వ అధికారులు

మెదక్ తూప్రాన్ జూన్ 14 (వాయిస్ టుడే): మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని మున్నూరు కాపు సంఘం వారు ప్రజలు పచ్చని పాడిపంటలతో , అమ్మలగమ్మ ఆదిపరాశక్తి అమ్మ దుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఘనపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ దేవాలయాన్ని పూజ కార్యక్రమాలను సోమవారం రోజున ప్రారంభించారు. మరియు బుధవారం రోజున దుర్గమ్మ వారి విగ్రహ ప్రతిష్టాపన వేద పండితుల మంత్ర ఉచ్చరణల మధ్య జరిగింది. మరియు గోమాత ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసిన పిదప చేరియున్న భక్తులు అమ్మవారిని సందర్శించారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఎస్పీ యాదగిరి రెడ్డి, సిఐ శ్రీధర్, ఎఫ్డీసి చైర్మన్ వంటెర్ ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాలి అనిల్ కుమార్,రోండ మల్లారెడ్డి , తూప్రాన్ మున్సిపాలిటీ చైర్మన్ రవీందర్ గౌడ్, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ అమర్ సింగ్, బిఅర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బొలంపల్లి బాబుల్ రెడ్డి, గడ్డం ప్రశాంత్ కుమార్, రవీందర్ పాల్గొని పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. మున్నూరు కాపు భక్త బృందం వారు శాలువాలతో సన్మానించి మెమెంటో అందజేసి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి దీవెనలు ఘనపూర్ గ్రామం మరియు రాష్ట్ర ప్రజలకు మరియు మున్నూరు కాపు దుర్గా మాత బక్త బ్రుందం సభ్యులకు కుటుంబానికి ఎల్లవేళలా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఈసందర్భంగా తెలిపారు. ఎంతో భక్తి శ్రద్ధలతో దుర్గమ్మకు గ్రామంలోని భక్తులు పూజలు నిర్వహించి కానుకలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డి స్వప్న వెంకటేష్ యాదవ్, రైతు సంఘం కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపి విట్టల్ రెడ్డి , పైనమ్ వెంకటేష్, గడ్డం రవీందర్ ,గ్రామ సర్పంచ్ మిద్దింటి పుష్ప నవీన్, గంగుమల్ల భాస్కర్ రెడ్డి, కిష్టారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లింగారెడ్డి పేట కుమార్, వార్డు మెంబర్ వినోద్, పాలకవర్గం సభ్యులు, మున్నూరు కాపు భక్త బృందం, గ్రామ పెద్దలు, మహిళలు, తదితరులు పాల్గొని దిగ్విజయం చేశారు.




## గిరిప్రసాద్ నగర్లో బస్తీ దవాఖానను ప్రారంభించిన తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

శంభునిపేట: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో బాగంగా బుధవారం రోజు వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్బంగా 37వ డివిజన్ గిరిప్రసాద్ నగర్ లో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన "బస్తీ దవాఖాన"ను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ, జిల్లా మెడికల్ ఆఫీసర్ డా, వెంకటరమణ, స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ లతో కలిసి ప్రారంభించారు. ఈసందర్బంగా స్థానిక ఎమ్మెల్యే మరియు జిల్లా అధికారులను స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ క్రమంలో ప్రజలు బతుకమ్మలు, బోనాలు, పీరిమ్మలు, మహిళా కోలాటం టీమ్,టపాసులు,డీజే సౌండ్స్ తో ఘనంగా స్వాగతం తెలిపారు.. అనంతరం స్థానిక గిరిప్రసాద్ నగర్ వాసులు నూతనంగా నిర్మాణం చేసుకున్న BRS జెండా గద్దెను ప్రారంభించి జెండా ఆవిష్కరణ చేసారు. ఆ తరువాత బస్తీ దవాఖాన ను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి హాస్పిటల్ ను ప్రారంభించారు. అలాగే ల్యాబ్ ను అదనపు కలెక్టర్, మెడికల్ ఆఫీసర్ రూమ్ జిలా మెడికల్ ఆఫీసర్, మెడికల్ షాప్ ను స్థానిక కార్పొరేటర్, స్టోర్ రూమ్ ని స్థానిక కాలనీ అధ్యక్షులు Md. ఉల్ఫాత్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

అనంతరం జరిగిన సభకు %ఎం% ఉల్ఫాత్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధి ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ 2014 కి నేటికీ వైద్య రంగంలో ఘనాత్మకమైనా మార్పులు కెసిఆర్ తీసుకొచ్చారని గతంలో రాష్ట్రము మొత్తం 4మెడికల్ కాలేజ్ లు ఉంటే నేడు జిల్లా ఒక మెడికల్ కాలెజీలు నిర్మించుకుంటున్నామని, అలాగే హాస్పెటల్స్ కూడా అధానంగా నిర్మించుకొని, బస్తీ దవాఖాన, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, నిమ్స్ అదనపు బ్లాకులు, కంటి వెలుగు, కెసిఆర్ కిట్టు, న్యూట్రిషన్ కిట్స్, పోస్టికాహారం, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి అనేక పనులతో ప్రజలందరికి నాణ్యమైన వైద్యం అందిస్తూ ముందుకు పోతున్నామని అన్నారు. రాబోయే కాలంలో ప్రభుత్వం ప్రజలకు మరింత వైద్యం అందుబాటులోకి తీసుకు వస్తుందని అన్నారు. అలాగే అదనపు కలెక్టర్ అశ్విని తనాజీ జిల్లా మెడికల్%డ%హెల్త్ ఆఫీసర్ డా, వెంకటరమణ, డిప్యూటీ మేయర్ రిజ్వానా శామీమ్ , స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నూతన దవాఖాన డా, విలాసాగరం అనూష, అర్చన, PACS చైర్మన్ కేడెలా జనార్దన్, 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి,డివిజన్ అధ్యక్షులు విజయ్, డివిజన్ ఇంచార్జ్ బిల్లా రవి మరియు స్థానిక నాయకులతో పాటు కార్యకర్తలు, అధికారులు,గిరిప్రసాద్ నగర్, %ఎ% నగర్, బూడిగజంగాల కాలనీ ప్రజలు వందలాది మంది ప్రజలు పాల్గొన్నారు..

# ఆర్థిక స్వావలంబన దిశగా సహకార సంస్థలు

### కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ కేంద్ర కేబినెట్ ఆమోదం

### మీడియా సమావేశంలో ప్రొఫెసర్ శ్రీనివాస్





కరీంనగర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న సంస్కరణలు,సహకార సంస్థలను ఆర్థిక స్వాలంబన దిశగా బలోపేతం చేయనున్నాయని ప్రొఫెసర్ శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ లో మీడియా సమావేశంలో ప్రొఫెసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ, కేంద్ర కేబినెట్ ఆమోదిత ప్రతిపాదిత విధానాల ద్వారా సహకార సంస్థలలో నిర్వహణ, వ్యాపార సామర్థ్యం పెంపుకు, అవసరమగు మౌళిక సదుపాయాలు కల్పించనుందన్నారు. ఇటీవల జరిగిన జాతీయ సదస్సులో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు వారు ఆమోదించిన పథకాల గురించి కేంద్ర ప్రభుత్వ అధికారులు వివరించినట్లు తెలిపారు.అధిక శాతం వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను పటిష్ట పరచుటకు, పూర్తి స్థాయిలో యాంత్రీకరణ కల్పించాలని నిర్ణయించ్చారాని పేర్కొన్నారు.ఇందులో భాగంగా 6,3000 సంఘాలలో కంప్యూటరీకరణ చెయ్యడంతో పాటు, రైతుకు భరోసా ఇచ్చే విధముగా సహకార సంఘం అన్ని రకాల సేవలు అందించే సామర్థ్యం పెంపుకు కేంద్రం సహకార చట్టం అమలుకు సంబంధించి అనేక నియమ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించడం జరిగిందన్నారు. ఈ పథకాల అమలుకు 1,67,127 కోట్ల రూపాయలు కేటాయింపుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. సహకార సంస్థల కంప్యూటరీకరణకు 2,516 కోట్ల బడ్జెట్ ను ఆమోదించిందని, రానున్న 5సంవత్సరాలలో 1,24,359 గ్రామ పంచాయతీల్లో మల్టీ పర్పస్ వ్యవసాయ సహకార సంస్థలను ఏర్పాటు చేయాలని నాబార్డ్, NCDCలను ఆదేశించడం జరిగిందన్నారు.సహకార రంగంలో ఉన్న సహకార షుగర్ ఫ్యాక్టరీల సామర్థ్యం పెంపునకు కేంద్రం NCDCకి 1000కోట్లను గ్రాంట్ గా ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. షుగర్ ఫ్యాక్టరీలలో ఎతనాల్ ప్లాంట్,కోజనరేషన్ ప్లాంట్ లు ఏర్పాటుకి ఈ గ్రాన్ట్ ను లోన్ రూపంలో ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.విత్తనాలు, ఆర్గానిక్, ఎగుమతుల రంగాలలో 3జాతీయ సహకార సమాఖ్యల ఏర్పాటు సంసిద్ధతకు కేంద్రం అనుమతి ఇచ్చిందని, ఆహార భద్రత కోసం సహకార రంగంలో ప్రపంచలోనే పెద్దదైన ధాన్యా భాండాగరం ఏర్పాటుకు కేంద్రం సంసిద్ధత వ్యక్తం చేసిందన్నారు.కేంద్ర స్థాయిలో సహకార సంస్థల స్వాలంబన కోసం వివిధ మంత్రిత్వ శాఖల సమన్వయంతో ప్రధాన మంత్రి అధ్యక్షతన కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ వివిధ పథకాల అమలుకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుందన్నారు. పథకాల వివరాలు, వ్యవసాయ మౌళిక సదుపాయాలు నిధి, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్, మౌళిక సదుపాయాలు, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు యాంత్రీ కరణ, ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ప్రాసేసింగ్, ప్రధాన మంత్రి మత్స్య సంపద పథకం, జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి పథకం, పాడి పరిశ్రమ మౌళిక సదుపాయాల కల్పన, ప్రధాన మంత్రి కిసాన్ సంపద పథకం అమలుకు సంబంధించి అనేక నిర్ణయాలు తీసుకుందని ప్రొఫెసర్ శ్రీనివాస్ వివరించారు.

# సీతమ్మ సాగర్‌పై ప్రజాభిప్రాయ సేకరణ

అశ్వాపురం, జూన్ 14. (వాయిస్ టుడే): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని ఎస్ కే టి ఫంక్షన్ హాల్ లో బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. భద్రాది, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలోని 6.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు 320 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా అశ్వాపురం మండలంలోని కుమ్మరిగూడెం వద్ద నిర్మిస్తున్న సీతమ్మ సాగర్ బహులార్ధ సాధిక ప్రాజెక్టు పనులకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి అశ్వాపురం, మణుగూరు, చర్ల, దుమ్ముగూడెం మండలాల నుండి నిర్వాసితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




**సీతారామతో సస్యశ్యామలం**
**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా**

ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి జలాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రభుత్వం చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మ సాగర్ బహులార్ధ సాధక ప్రాజెక్టుతో పాటు బ్యారేజ్ నిర్మాణం చేపట్టడం ద్వారా ఉమ్మడి జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లా సస్యశ్యామలమవుతుందని అన్నారు. సాగునీటి రంగంపై, అభివృద్ధిపైనే తెలంగాణ పునర్నిర్మాణం ఆధారపడి ఉందని గ్రహించి వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని అన్నారు. బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు ప్రాజెక్టులను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో అశ్వాపురం, మణుగూరు, చర్ల, దుమ్ముగూడెం మండలాలలో 3,700 ఎకరాల భూమి సేకరిస్తున్నారు. ఇప్పటికే 3,267 ఎకరాల సేకరించగా మరో 500 ఎకరాల భూమి సేకరించనున్నారు. అయితే భూములు కోల్పోతున్న నిర్వాసితులు తమకు మెరుగైన పరిహారం, ఉద్యోగాలు ఇవ్వాలంటూ ఆందోళన చేశారు. ప్రభుత్వం ఇచ్చే రూ 8 లక్షలు, రూ 10 లక్షల పరిహారం వద్దంటూ ప్రజాభిప్రాయ సేకరణలో గళం వినిపించారు. పర్యావరణ అనుమతులు లేకుండా సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మిస్తున్నారంటూ దుమ్ముగూడెం మండలానికి చెందిన ఇద్దరు నిర్వాసితులు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేశారు. దీంతో పనులు ఆపాలని ఎన్జిటి ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఉన్నతాధికారులు ద్వి సభ్య కమిటీ ఏర్పాటు చేసి జూలై 12 కు కేసును వాయిదా వేయగా, ప్రస్తుతం సీతమ్మ సాగర్ పనులు నిలిచిపోయాయి.



## 17న కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు కేటీఆర్ రాక

పరకాల (వాయిస్ టుడే) ఈనెల 17న నియోజకవర్గం లోని కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో నూతనంగా ఏర్పాటు చేయనున్న యంగ్ వన్ కంపెనీ నిర్మాణ పనులను మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేయనున్న సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మరియు పోలీస్ అధికారులు ఏర్పాటులను పరిశీలించడం జరిగింది.

**కేటీఆర్ పర్యటన బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్**

ఈనెల 17 టెక్ష్ టైల్ తో పాటు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు విచ్చేస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు కేటీఆర్ పర్యటన పురస్కరించుకొని పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ వి. రంగనాథ్ అధికారులతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షంచారు.



## మంచినీటి మరియు సేవరేజ్ పనులను ప్రారంభించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే




జూబ్లీహిల్స్ జూన్ 14 (వాయిస్ టుడే) : జూబ్లీహిల్స్ శాసనసభ్యులు భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ ఎర్రగడ్డ డివిజన్ ఓల్డ్ సుల్తాన్ నగర్, 28 లక్షల 50 వేల, రూపాయలతో సెవెరజ్ లైన్, ఛత్రపతి శివాజీ నగర్, 16 లక్షల 75 వేల రూపాయలతో సెవెరజ్ లైన్, ఆనంద్ నగర్ లో 8 లక్షల 60 వేల రూపాయలతో మంజూరు అయినా వాటర్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డి జి ఎం వాహబ్, మేనేజర్ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ షరీఫ్, డివిజన్ అధ్యక్షులు సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి, గంట మల్లేష్, రసూల్, రాజు, శ్రీకాంత్, ధర సింగ్, సబ్ సింగ్, రమేష్, ఆనంద్, ప్రభాకర్, తరుణ్, రాజు, శ్రీను, నరేష్, నవీన్, రవి, చందు, చింటూ, అశోక్, బాలకృష్ణ, రాజు, సంతోష్ గౌడ్, చిన్న రెడ్డి పాల్గొన్నారు.

## చికోడు దుబ్బాక మార్గమధ్యలో ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మరణం

**సహాయక చర్యలు చేపట్టిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు**

దుబ్బాక (వాయిస్ టుడే) : జూన్ 14 , సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామం నుండి దుబ్బాక వైపు వెళుతున్న మార్గమధ్యలో హెూండా యాక్టివా ఢీకొనడంతో అక్కడికక్కడే ఒక్కరు మృతి జరిగిన సమయంలో దుబ్బాక వైపు వెళుతున్న ఎమ్మెల్యే రఘునందన్ రావు పెద్దచికోడు దుబ్బాక వెళ్లే మార్గమధ్యలో ఒకరు మృతి చందగా స్థానికుల సహాయంతో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు గారు సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులకు సమాచారం అందించి మృతదేహాన్ని దుబ్బాక ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు.



## గాగిరెడ్డిపల్లిలో వైభవంగా బొడ్రాయి పునప్రతిష్ట

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీపీ వినీత రెడ్డి, బిజెపి నాయకులు రాంగోపాల్ రెడ్డి,జెఎస్ఆర్**



చిగురుమామిడి (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె గ్రామంలో శ్రీలక్ష్మి, భూలక్ష్మి,నాభిషిలా(బొడ్రాయి) విగ్రహాల పున ప్రతిష్ట బుధవారం వైభవంగా జరిగింది.గత నాలుగు రోజులుగా పోచమ్మ బోనాలు,విగ్రహాల ఊరేగింపు, జలాభిషేకం, కుంకుమ పూజ, హెూమం కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం బొడ్రాయి పున ప్రతిష్టను గుజ్జ రాజన్న శర్మ, కిరణ్ శర్మ అర్చక బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి, బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డిలు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, గొడ్డు గోదా సల్లంగా ఉండాలని,పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ సందర్భంగా అతిథులను శాల్వాలు కప్పి సర్పంచ్ సన్నిల వెంకటేష్ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సన్నీల్ల వెంకటేష్,ఉపసర్పంచ్ అన్నాడి మల్లికార్జున్ రెడ్డి,కమిటీ సభ్యులు కలువల రాజేశ్వర్ రెడ్డి, సింగిరెడ్డి రాజిరెడ్డి,బొమ్మగాని వెంకటేశం,మధు,నరాల రాజయ్య,తిరుపతి,మాజీ సర్పంచ్ లు సువర్ణచారి,దారవేణి మొండయ్య, చేన్నవేని అనిల్ యాదవ్,మాజీ ఉపసర్పంచ్ అన్నాడి నరసింహారెడ్డి,కూన లింగం,ములుగురి లింగం,మంద రాజయ్య,నాగయ్య,ఎడ్ల శంకరయ్య,మెరుగు సాంబయ్య, రంగారెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,మంద రాజయ్య,మంద శ్రీనివాస్,జెల్లా కనకయ్య,ఎడ్ల రమేష్,రవీందర్ రెడ్డి,మంద ఎల్లయ్య,మంద చంద్రయ్య, ములుగు రాజయ్య, కల్వల సంపత్ రెడ్డి,జెల్లా దేవయ్య,మంద నాగయ్య, సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సింగిరెడ్డి భాస్కర్ రెడ్డి, దొంతరవేణి రవి యాదవ్,గట్టు ప్రశాంత్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మద్యంపై అధిక ఆదాయం వచ్చే రాష్ట్రాల్లో పదవ స్థానంలో తెలంగాణ

**రాష్ట్రం మద్యంపై వచ్చే ఆదాయంతోనే నడుస్తుంది అని నిత్యం నోరుపారేసుకునే మేధావులకు ఇది అంకితం - మేయర్ జక్కా వెంకట్ రెడ్డి**



పిర్జాదిగూడ, జూన్ 15 (వాయిస్ టుడే ): తెలంగాణ ప్రభుత్వం కేవలం మందుబాబుల వల్ల వచ్చే ఆదాయంతోనే రాష్ట్రాన్ని నడుపుతుంది అని కొందరు నిత్య నిరసనకారులు తెలంగాణ రాష్ట్రంపై కొన్నేళ్ళుగా దుష్ప్రచారం చేస్తున్నారు. అసలు వేరే రాష్ట్రాల్లో మద్యపానమే లేనట్టు, ఆయా రాష్ట్రాల్లో మద్యం మీద అసలు ఆదాయమే రానట్లు వాళ్ళు వితండవాదం చేస్తారు.. పైగా తెలంగాణ ప్రభుత్వం ఏదో మద్యపానాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తమ అక్కసును వెళ్లగక్కుతారు.కానీ అంకెలు చెప్పే వాస్తవాలు వేరేలా ఉన్నాయి. మద్యంపై అధిక ఆదాయం వచ్చే రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానం కాదు కదా కనీసం టాప్ 5 స్థానాల్లో కూడా లేదు. ఒక రాష్ట్రం సమకూర్చుకునే మొత్తం స్వంత ఆదాయంలో మద్యం నుండి వచ్చే ఆదాయం వాటా ఎంత అని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఆర్బీఐ వెబ్‌సైట్ నుండి లెక్కలు తీస్తే ఒక నెల క్రితం వరకు బీజేపీ పాలించిన కర్ణాటక మొదటి స్థానంలో ఉంది, బీజేపీ పాలిత ఉత్తర్ ప్రదేశ్ రెండో స్థానంలో ఉంది, పంజాబ్ మూడో స్థానంలో ఉంది. పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ 10వ స్థానంలో ఉంది.

## మధురానగర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్చం అందించిన వెంగళరావు నగర్ వాసులు



జూబ్లీహిల్స్ జూన్ 16( వాయిస్ టుడే) వెంగళరావు నగర్ అసోసియేషన్ సభ్యులు మధుర నగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ను మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. వెంగళరావు నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్ వెంకటేశ్వరరావు నాగార్జున రెడ్డి ముత్తయ్య అర్జున్ ఆనంద్ రవి సోమ పాల్గొన్నారు

## డిగ్రీ ఎగ్జామ్స్.. 66మంది డిబార్

హనుమ కొండ (వాయిస్ టుడే): కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలో మంగళవారం డిగ్రీ బీఏ,బీకాం,బీబీఏ, బీఎస్సీ, బీసీఏ, బీ వోకేషనల్ కోర్సుల 2వ, 6వ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. కాగా, వివిధ పరీక్ష కేంద్రాల్లో కాపీయింగ్ చేస్తూ తొలిరోజే 66మంది విద్యార్థులు డిబార్ అయ్యారు. ఈ మేరకు కేయూ పరీక్షల నియంత్రణాధికారి పి. పుల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.




## బిఎస్పి పార్టీలో పలు కుటుంబాలు చేరిక

అశ్వాపురం, జూన్ 14:(వాయిస్ టుడే న్యూస్): అశ్వాపురం మండలం అమ్మగారి పల్లి గ్రామ పంచాయితీ అనుశక్తి నగర్ గ్రామానికి చెందిన పది కుటుంబాలు బుధవారం బిఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు భాగవతపు సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో అశ్వాపురం మండల అధ్యక్షులు కుమార్ సమక్షంలో బీఎస్పీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ యొక్క త్యాగం, ఆయన చేస్తున్నటు వంటి కార్యక్రమాలకు ఆకర్షితులై బీఎస్పీ పార్టీ లోకి పది కుటుంబాలు రావడం జరిగినది అని అన్నారు . రాబోయే రోజులలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ గ్రామ గ్రామాన కమిటీ లను ఏర్పాటు చేయటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోనంద్రు జానకిరామ్, ఇల్లెందుల నరసయ్య, కనుకు ప్రమీల, జూంజూరి గణపతి, నంద్రు నరసయ్య, నంద్రు రాధ పాల్గొన్నారు.



## ఓరుగంటి వెంకటేశ్వర్లను పరామర్శించిన భద్రాచలం ఎమ్మెల్యే

అశ్వాపురం, జూన్ 14: (వాయిస్ టుడే న్యూస్ )భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య తండ్రీ ఓరుగంటి వెంకటేశ్వర్లు కాలుకు గాయమై ఇటీవల ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య బుధవారం వెంకటేశ్వర్లు స్వగృహానికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి ఆరోగ్య విషయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బూర లక్ష్మీనారాయణ, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి బిక్షమయ్య, బొల్లం ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య బుధవారం వెంకటేశ్వర్లు ను ఆప్యాయంగా పలకరించి ఆరోగ్యం విషయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బూర లక్ష్మీనారాయణ, గాదె కేశవరెడ్డి, బొల్లం ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

ఉప్పల్,అక్టోబర్ 14 (వాయిస్ టుడే ప్రతినిధి):-:రామంతపూర్ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లో ఆటో డ్రైవర్ పిండి శ్రీను అనారోగ్యముతో బాధపడుతూ మరణించడంతో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా,సామాజిక కార్యక్రమాలు బి ఎల్ ఆర్ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు యాకంత్, హరీష్, ప్రవీణ్, మహేందర్, సందీప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## టీ అబ్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ బోడిగి స్వాతి కృష్ణ గౌడ్

**కో ఆప్షన్ సభ్యులు చిలుమల జగదీశ్వర్ రెడ్డి**

పిర్జాదిగూడ, జూన్ 15 (వాయిస్ టుడే ): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పర్వతాపురం 5వ డివిజన్ లో ఈరోజు (ఎమ్ ఆర్ చాయ్ ) అబ్ ను ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ బొడిగెస్వాతి కృష్ణ గౌడ్, మరియు కో ఆప్షన్ సభ్యుడు చిలుముల జగదీశ్వర్ రెడ్డి . కార్యక్రమం ప్రారంబొచ్చావంలో గ్రామవాసులు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.